నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com

ఫోటో 8

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆగస్టు 15 న నిర్వహించ నున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరగాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచనలు చేశారు. మంగళ వారం ఎస్పిడి జానకి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా కలెక్టర్ తో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,అర్‌డిఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా తదితరులు ఉన్నారు.పరేడ్ గ్రౌండ్ లో సీటింగ్, బందోబస్తు,పబ్లిక్ అడ్రస్ సిస్టం,పారిశుధ్య ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

సంక్షేమ హాస్టలును కలెక్టర్ తనిఖీ


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రతిరోజు ఏదో ఒక చోట సంక్షేమ హాస్టల్లో కలుషిత ఆహారం తింటూ విద్యార్థులు అస్వాసతలకు గురవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కస్తూర్బా విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూర్‌లోని కస్తూరిబా బాలికా విద్యాలయం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.8వ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం స్టోర్ రూం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.కోడూరు తండా నుండి కె.జి.బి.వి వరకు పైప్ లైన్ వేసి మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ ఏఈకి కలెక్టర్ సూచించారు.

శ్రీశైలానికి పొంచి ఉన్న 'ప్రమాదం'?

- వరదలు వచ్చినప్పుడల్లా పై పై మెరుగులతో సరి
- నీటి దూకుడుకు 100 మీటర్ల లోతు గుంతలు
- కాంక్రిక్ వేయకుంటే డ్యాంకు ముప్పు
- పూడిక వల్ల తగ్గుతున్న నీటి సామర్థ్యం



తెలుగు రాష్ట్రాలకు బహుళ ప్రయోజన కారైనా శ్రీశైలం డ్యాం పై నీలినీడలు అలుముకున్నాయి. తాగు, సాగు, విద్యుత్ వెలుగులు నింపే శ్రీశైలం ప్రాజెక్టుకు ముప్పు తప్పదని పలువురు నిపుణులు, మేధావులు చేప్పున్నారు. పేరుక పోతున్న మట్టి వల్ల ప్రాజెక్టు సామర్థ్యం ఏటా తగ్గిపోతోంది. ఈ ప్రాజెక్టుకు ద్వారా రాష్ట్రంలో వెలుగులు చిమ్మడమే గాక సాగు తాగునీటిని అందించే ఏకైక ప్రాజెక్టు శ్రీశైలం. అధిక వరదలు వస్తే పై పై మెరుగులు దిద్ది మమ అనిపిస్తారు తప్ప వాస్తవంగా ప్రాజెక్టు భవిష్యతుపై దృష్టి సారించడం లేదు. డ్యాం నిర్వహణ కోసం వెచ్చించే నిధులు సరిపోవడం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈ ఏడాది ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు 4 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి రిజర్వాయరులో చేరింది.శ్రీశైలం ద్వారా విద్యుత్ పూర్తిస్థాయిలో తయారవుతోంది. 10 తలుపులను 20 పీట్ల మేర తెరిచి సాగర్‌కు నీటిని వదలుతున్నారు.2009 తర్వాత ఈ సంవత్సరం అత్యధిక వరదలు వస్తున్నాయి. గేట్లను అధికంగా ఎత్తి నీటిని కిందికి వదలడం ద్వారా ఆ పై నుంచి కిందికి ఎగిసిన పడిన నీటితో ప్లంజ్‌పుల్‌లో లోతైన గుంతలు ఏర్పడ్డాయి.ఈగుంతలు డ్యాంకిందికి ఏర్పడితే జరిగేప్రమాదం మనకు అంచనాలకు కూడా దొరకదు.కుడి, ఎడుమ కాల్వలకు మరమ్మతులు చేయాల్సింది. కానీ చేయడంలేదు. దీంతో ప్లంజ్ పూల్‌లో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయకపోవడంవల్ల అవి డ్యాం లోపలకు పోయే అవకాశాలున్నాయి.ప్రతి ఏటా బడ్జెట్‌లో నిధులు అత్యల్పంగా కెటాయించడం వల్ల శ్రీశైలం నిర్వహణ బారంగా మారింది.గతంలో అనేక సార్లు శ్రీశైలం గురించి అనేక సార్లు నిపుణులు వచ్చి ప్రాజెక్టును పరిశీలించి నివేదిక ఇచ్చారు.అయినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం ఆందోళన కల్గించే విషయం. ఈ గుంతలు డ్యాంకే ప్రమాదమని నివేదికలు ఇచ్చారు. కానీ డ్యాంకు మరమ్మతులు చేయలేదు. అలలు ఎగిసిపడే స్థలంలో పడిన గుంతలో 2002లోకాంక్రిట్ వేశారు.2009 ఆతర్వాత వచ్చిన వరదల వల్ల కాంక్రీట్ పూర్తిగా ధ్వంసమైయ్యింది. దిగువన రెండు వైపుల ఉన్న కాంక్రిట్ బెడ్డు పూర్తిగా దెబ్బతిన్నది.ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

తగ్గిపోతున్న నీటి సమర్థ్యం

శ్రీశైలం నిర్మాణం సమయంలో దీని సమర్థ్యం 308 టీఎంసీలు, ఆతర్వాత వరదలతో పాటు వచ్చే మట్టి వల్ల ఏడాదికి ఏడాది తగ్గిపోతుంది. జలాశయం జల విస్తరణ ప్రాంతం 616 చదరపు కిలోమీటర్లు .బెడ్‌లేవల్ సగటున 500 మీటర్లు ఉంటుంది. పూర్తి నీటి మట్ట 885 అడుగులు ఉండాలి. నీటి సామర్థ్యం తగ్గకుండా ప్రాజెక్టుల అధికారులు చర్యలు తీసుకోవాల్సింది. లేకుంటే ఇంకా నీటి సామర్థ్యం తగ్గి సాగు, తాగు నీటితో పాటు విద్యుత్‌కు సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.అదేవిధంగా 1990లోసర్వే చేయగా 263 టీఎంసీలకు పడిపోయింది. 2009లో వచ్చిన బారీ వరదలతో 215 టీఎంసీల సమర్థ్యానికి చేరింది. ఈసారి 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా రోజుకు 4.50 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికైనా ఉమ్మడి రాష్ట్రాలు కలిసి డ్యాం సేఫ్టీ చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు, మేధావులు కోరారు.

వరద జలాలు ఉధృతంగా వస్తున్నాయి

ఈఏడాది అత్యధికంగా 6 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. 2009లో 13 లక్షల క్యూసెక్కుల నీరు రావడంతో కుడి బాగాన ఉన్న విద్యుత్ ప్లాంటు మునిగింది. డ్యాం రక్షణ చర్యలు ఇరిగేషన్ అధికారులు చూస్తారు. డ్యాం రక్షణ, లోతైన గుంతల మరమ్మతులు వేసవి సమయంలో చేయాలి.అదిశగా ప్రభుత్వం అడుగులు వేయాల్సి ఉంది. డ్యాం రక్షణ చర్యలు జరిగితేనే మనకు ప్రాజెక్టు ఉపయోగకరం.

సూర్యనారాయణ,
సీఇ, తెలంగాణ జెన్‌కో

కొత్త కోర్సులకు ఏర్పాట్లు పూర్తి చేయండి

- కలెక్టర్ విజయేందిర బోయి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ లు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు త్వరలో అందుబాటులోకి రానున్నదని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ లో నిర్మాణం జరుగుచున్న అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ (ఏ.టి.సి.)లను మంగళ వారం ఆమె తనిఖీ చేశారు. బాలుర, బాలికల ఐటీఐ లో ప్రస్తుతం నడుస్తున్న కోర్సులను తనిఖీ చేయడం తో పాటు క్లుప్తంగా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టాటా టెక్నాలజీస్ నేతృత్వంలోని పరిశ్రమ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ప్రతిపాదిత టెక్నాలజీ అప్ గ్రేడేషన్ కోసం ఇప్పటికే ఉన్న ఐటీఐ ల ఆధునీకరణ, నిరుద్యోగ యువతకు అంతర్రాష్ట్ర స్థాయి లో అడ్వాన్స్ స్కి ల్ డెవలప్మెంట్ కోసం ప్రాజెక్ట్. అందుబాటులో కి వస్తుందని తెలిపారు. ఇందుకు గాను మౌలిక సదుపాయాలు కల్పించి, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదనను సమర్పించారు. 4.0 కౌన్సిల్ ఆఫ్ వృత్తి శిక్షణ జాతీయ ఆమోదం పొందిన దీర్ఘకాలిక ట్రేడ్లు అవసరం అవుతుందన్నారు.1. తయారీ ప్రక్రియ నియంత్రణ ఆటోమేషన్ 1 సంవత్సరం వ్యవధి, 2. ఇండస్ట్రియల్ రోబోటిక్ ,డిజిటల్ తయారీ1 సంవత్సరం వ్యవధి,3. అధునాతన సాధనాలను ఉపయోగించే శిల్పకారుడు సంవత్సరం వ్యవధి, 4. బేసిక్ డిజైనింగ్ మరియు వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్)- 2 సంవత్సరాల వ్యవధి. ,5.అధునాతన మెషినింగ్ టెక్నీషియన్- 2 సంవత్సరాల వ్యవధి. 6.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్- 2 సంవత్సరాల వ్యవది కొత్తగా కోర్సులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బి శాంతయ్య ప్రిన్సిపాల్ / జిల్లా కన్వీనర్,గోపాల్‌నాయక్ బాలిక ఐటిఐప్రిన్సిపాల్,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని వీ కేర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కల నాటారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వార్డ్ నెంబర్ 49 లో సభ్యులు మాట్లాడుతూ గ్లోబలైజేషన్ లో భాగంగా నరికి వేయ బడుతున్న వృక్ష సంపదని పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి చెట్లు నాటడమే శరణ్యమని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా విధిగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు.వృక్ష సంపదని రక్షించినాడే జీవమునగడ సాధ్యమైతుందని స్వతంత్ర దినోత్సవం రోజు నాటికి 500 మొక్కల లక్ష్యంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని లివి కేర్ ఫౌండేషన్‌లి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు రవికిరణ్, గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, సంస్థ కార్యనిర్వక సభ్యులు రామలింగం, అశోక్ కుమార్ వెంకట్ రాములు, కృష్ణ నాయక్, శ్రవణ్ కుమార్, రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

పిఎఫ్ చెల్లింపులపై సమగ్ర విచారణ జరిపించాలి : ఏఐటీయూసీ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల జీతాలు, పీఎఫ్,ఈఎస్ఐ చెల్లింపుల్లో సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పారదర్శకత పాటించకుండా అస్తవ్యస్తంగా మార్చి అవినీతి సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆస్పత్రి సూపర్‌డెండ్‌ంట్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులకు 15600 నిర్ణయించి ప్రభుత్వం ఏజెన్సీలకు టెండర్లను పిలిచిందన్నారు. ఈ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 12093 రూపాయల జీతం ప్రతినెల కార్మికుని ఖాతాలో జమ చేయాలని, పిఎఫ్ చెల్లింపుల్లో కార్మికుల వాటా 12శాతం కాంట్రాక్టర్ వాటా 13శాతం చొప్పున 12093 బేసిక్ వేతనంపై మొత్తం 25వాతం కలిపి 3023 రూపాయలు చెల్లించాలని చాలా స్పష్టంగా సర్క్యులర్స్ ఇచ్చిన ఏజెన్సీ నిర్వాహకులు ఆదేశాలను చెత్తబుట్టిలో పడేసి ఇష్టరాజ్యంగా చెల్లింపులు జరుపుతున్నారని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులకు అనేక పర్యాయాలు ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందన్నారు.ప్రత్యేక విచారణలు చేసిన మార్పు రావడంలేదని అన్నారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న సాయి సెక్యూరిటీ సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో ఆందోళనలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ యూనియన్ నేతలు,కార్మికులు జే.నరసింహ,రంగన్న, అంజి, యాదయ్య,అంజిలయ్య,నైసస్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

మా వాటా మాకే " పుస్తకావిష్కరణ

మహబూబ్ నగర్ : చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రూపొం దించిన " మా వాటా మాకే " పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనిలో గల గ్రీన్ బెల్ట్ లోని వివిధ విగ్రహాల దగ్గర ప్రముఖ బిసి నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాలమూరు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమీషన్ సభ్యులుగా పనిచేసిన జూలూరు గౌరీశంకర్ రచించిన "మా వాటా మాకే" పుస్తకాన్ని బీసీ రిజర్వేషన్ల గురించి రాసిన విలువైన పుస్తకమని అన్నారు. అనంతరం పద్మావతి కాలనీలో ఉన్న ఒక్కో విగ్రహం దగ్గర, అంబేద్కర్ విగ్రహం దగ్గర, జలజం కళాశాల దగ్గర ఒక్కొక్క బీసీ నాయకులు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు కె.లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర బాధ్యులు కందూరి వెంకట్రాముడు, జిల్లా మాజీ విద్యా శాఖాధికారి డాక్టర్ ఎస్. విజయ్ కుమార్, జిల్లా పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు ఎల్. గంగాధర్, బీసీ మేధావుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. పాండురంగం, ఎస్. ప్రభాకర్, బీసీటిఎ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. భీంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్నమ్మ, శ్రీనివాసులుకు సన్మానం

జడ్చర్ల : సాధారణ బదిలీలపై వెళ్లిన స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ,వృక్ష శాస్త్ర విభాగ అధిపతి శ్రీనివాసులుకి వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనమైన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రస్తుత ప్రిన్సిపల్ డాక్టర్ జి సుకన్య మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తూ విద్యార్థులను ఉన్నతమైన శిఖరాలలో నిలబెట్టడానికి చక్కని కార్యాచరణతో అంకిత భావంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుత వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డి. నర్మద మాట్లాడుతూ చారిత్రాత్మకమైన కళాశాలలో పని చేయడం సంతోషంగాఉందన్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పాలాది రామమోహన్, అధ్యాపక బృందం డా. సదా శివయ్య, డా.నర్మద,లత, శ్రీనివాసులు,కల్యాణి నరసింహారావు, రాజేశ్వరి, వెంకటయ్య, పుష్పలత,నరసింహులు, పావని, రాఘవేంద్ర రెడ్డి, వేణు, నాగరాజు, నందకిశోర్, ప్రతాప్ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగిద్దాం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల శ్రేణులు పాలకులపై సమరశీల పోరాటాలు, విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మించి కొన సాగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వెంకట్రామారెడ్డి భవన్‌లో సీపీఐ మహబూబ్ నగర్ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం బి.పరమేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని దీని ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణకు కేంద్ర ప్రభుత్వమే ఆజ్యం పోస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, కొండపల్లి రాము, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, , ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు రాత్రి జన జాగరణ జయప్రదం చేయండి :సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



14 రాత్రి జన జాగరణ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు.మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లా డుతూ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్మిక హక్కులను సాధించుకుందామన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 14 అర్ధరాత్రి వరకు జిల్లా కేంద్రం మండల కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని జనజాగరణ నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ దేశ స్వాతంత్రం సాలం బనను దెబ్బతీసే విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అర్ధరాత్రి వరకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలియజేయాలన్నారు .భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ప్లంబర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తార్ ఖాన్,పెయింటర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నసీర్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు మాట్లాడుతూ కార్మికులంతా సమైక్యంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సమర శంఖం పూరించాలన్నారు.14వ తేదీ తెలంగాణ చౌరస్తాలో జరిగే జనజాగరణకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కేశవులు, ప్లంబర్ అసోసియేషన్ నాయకులు నజీర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వడాల వెంకటయ్య, పెయింటర్ అసోసియేషన్ నాయకులు శంకర్,సూరి ,అయ్యప్ప, జాంగిర్, భవన నిర్మాణ సంఘం నాయకులు కృష్ణయ్య, బోయపల్లి ఆంజనేయులు సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో మున్సిపల్ కార్మికుల నిరసన

నవతెలంగాణ- జడ్చర్ల



మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా వంటావార్పుతో మంగళవారం నిరసన చేశారు.ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ దుర్భాష లాడినారు. ఈ క్రమంలో కార్మికులకు కౌన్సిలర్లకు ఘర్షణ వాతావరణం ఏర్పడిం దన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త సీనియర్ సిటిజన్ సభ్యులు, అనిల్ కుమార్ ఈ యొక్క కార్యక్రమానికి ఆయన యొక్క సంపూర్ణ మద్దతు తెలిపారు. అవసమైతే ముఖ్యమంత్రి గారి వద్ద కైనా మీ సమస్యల కోసం మీ వెంట నేను రావ డానికి సిద్ధమని సంఘీభావం తెలిపారు. యూని యన్ జిల్లా అధ్యక్షులు, ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్షులు,మహేష్ ఉపాధ్యక్షులు, కేశవులు,, బండి నరసింహా,అంజమ్మ, అలివేలు,యాదమ్మ స్వరూప, శ్యామల,వాటర్ సప్లైవిభాగం, ఫిట్టర్ యాదయ్య, వాటర్ మేన్‌లుచంద్రమౌళి,ఆర్ శంకర్, రాజు, శివకుమార్,కేశవులు కురుమూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్.కిష్టయ్య
- పాత పెన్షన్ పునరుద్ధరణ అయ్యేవరకు పోరాటం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



పెన్షన్‌భిక్ష కాదు.ఉద్యోగి హక్కు నూతన పెన్షన్ విధానం అప్రజాస్వామికమని దేశవ్యాప్తంగా పిఎఫ్ ఆర్‌డిఏ.చట్టాన్ని రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్.కిష్టయ్య డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఉద్యమ పతాకా విష్కరణ చేశారు. విద్యారంగంలో దేశవ్యాప్త సమస్యలపై చరిత్రాత్మకంగా ఏర్పడి జాతీయస్థాయి ఉద్యమాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా విద్యకు కేంద్రంలో 10 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. రాష్ట్రజాబితాలో ఉన్న విద్యను కేంద్రం హైజక్ చేస్తుందని విద్యా వ్యాపా రాన్ని అరికట్టాలన్నారు.ప్రభుత్వ రంగంలోని విద్య ఉండాలని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేష్, కె.రవి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సి.పి.ఎస్.) రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆదాయపు పన్ను మిన హాయింపులో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపతున్నారని ఆదాయపు పన్ను స్లాబ్ లను 10 లక్షలకు పెంచాలన్నారు. నూతన విద్యా విధానాన్ని పునః సమీక్షించాలని,కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో బి ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి,ఆర్. నర్సిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లా కార్యదర్శులు కనకమ్మ, హేమంత్ కుమార్, కిష్యానాయక్,శివరాజ్,సీనియర్ నాయకులు సంపత్ కుమార్,జిల్లా కమిటి సభ్యులు శంకర్, ఖాదరయ్య,జయంతి,అక్తర్ హుస్సేన్, వెంకటయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో జరుగుతున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపించండి : కేవీపీఎస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జడ్చర్ల మైనార్టీ బాలుర గురుకుల, నంచర్ల బాలికల ఎస్సీ గురుకులాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,ఆయా గురుకులాల ప్రిన్సిపల్స్ ను సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదివిష్ణు డిమాండ్ చేశారు. మంగళవారం కేవీపీఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7న జడ్చర్ల బాలుర మైనార్టీ గురుకులాలో,ఆగస్టు 8నలంచర్ల ఎస్సీ బాలికల గురు కులాలలో విద్యార్థులు నాసిరకమైన టిఫిన్ తినడంతో వాంతులు చేసుకున్నారు. చాలామంది విద్యార్థులను హాస్పిటల్ లో చేర్చాల్సి వచ్చింది. కావున ఈ సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఆయా గురుకులాల ప్రిన్సిపల్స్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలలో నాణ్యమైన భోజనం పెట్టడం లేదు, విద్యార్థులు ప్రశ్నిస్తే వాళ్ళు బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గురుకులాలను అధికారులు తరచుగా సందర్శించాలని తెలిపారు.కేవీపీఎస్ చేస్తున్న ధర్నాకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పాల్గొని మద్దతు తెలిపారు కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు,కేశవులు, మనోహర్ సురేష్, రాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీకి తరలిన నాయకులు

నవతెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ నుంచి ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనదని పార్లమెంటు తీర్పు రావడంతో ఢిల్లీ నుంచి హైదరాబాదుకు మందకృష్ణ మాదిగ రావడంతో మంగళ వారం మిడ్జిల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో భారీగా హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగ జాతి ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎంతో మంది పోరాటం చేశారని, మాదిగ అమరవీరుల పోరాటం వృధా కాలేదన్నారు. ఎస్సీలలో 59 ఉపకులాలకు రాజకీయ ఉద్యోగ రంగాలలో ఎవరు జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద భీమ్ రాజ్, గణేష్, , భీమ్ రాజ్, శ్రీనివాస్,బరిగేలా సురేష్, నాయకులు రాజు, వంశీ, అంజి,శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మంగళవారం అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ 1 నుంచి 5 వ తరగతి బాలబాలికల కు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుంచి కులమతాలకతీతంగా ప్రజాసేవ అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ తన సొంత డబ్బులతో ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్మ యాకూబ్, ముబీన్ ఖాన్, మహబూబా అలీ జవాద్ , తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ పై చర్య తీసుకోవాలి

- ముందస్తు సమాచారం ఇవ్వకుండా కంపెనీ మూసివేత
- రోడ్డుపాలైన ఉద్యోగులు
- కంపెనీ పై చర్య తీసుకోవాలని నిరసన

నవతెలంగాణ-మహమ్మదాబాద్



మండల పరిధిలోని దేశయిపల్లి గ్రామ సమీపంలో ఉన్న రోనార్ ఫార్మా కంపెనీ అందులో పని చేస్తున్నా ఉద్యోగులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మూసి వేయడం వల్ల మంగళ వారం కంపెనీ ముందు ఆందోళనకు దిగారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ తమ కుటుంబాలు రోడ్డుపాల య్యాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీలో పని చేసినట్లు అపాయింట్మెంట్ లెటర్ గాని,పిఎఫ్, ఈఎస్ఐ వంటి కల్పించకుండా మూసివేశారని, ఇతర కంపెనీలకు వెళ్లాలంటే రిలీవింగ్ లెటర్,పే స్లిప్, ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంజిత్ కుమార్, బాలకృష్ణ, భాను ప్రసాద్ గౌడ్, రవి కిషోర్ పాల్గొన్నారు.

యువతకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

- ఎస్సై రవి నాయక్

నవతెలంగాణ- రాజాపూర్



యువతకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ఎస్సై రవి నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో రక్షక బట నిలయంలో నవ తెలంగాణతో ఎస్ఐ రవి నాయక్ మాట్లాడుతూ రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై గా చార్జిషీట్ తీసుకున్నప్పటి నుండి ఇప్పుడు వరకు ఆరు నెలల కాల వ్యవధి అయిందన్నారు.రాజాపూర్ మండలంలో ఎక్కువగా ఇసుక మాఫియా పైన చాలా ఫిర్యాదులు వచ్చాయన్నారు. దాదాపుగా ఈ ఆరు నెలల కాలంలోనే 46 కన్నా పైచిలుకు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ముఖ్యంగా యువతకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో చాలామంది మధ్య వయసులోనే ప్రాణాలు కోల్పో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో చాలామంది మందు తాగి మత్తులో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ దాకా వస్తున్నా యన్నారు. మందు మానేయడం వల్ల రోజు వారు చేసే ఖర్చు తగ్గుతుం దన్నారు. మీమి సమయాన్ని తమ భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలని కోరారు. శాంతి భద్రతల విషయంలో చాలా పకడ్బందీగా వ్యవహరిస్తానని తెలిపారు.

శాంతియుత నిరసన

నవతెలంగాణ-గండీడ్

మండల హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువుల,హిందూ దేవాలయాల మహిళల,పిల్లలపై ఆ దేశముష్కరులు చంపడాన్నినిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో శాంతియుత నిరసన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ నాగలక్ష్మి కి వినతి పత్రంఅందజేశారు.కార్యక్రమంలో జి. శ్రీనివాసులు, ఏవి. రాములు, అంజిలయ్య రిటైర్డ్ టీచర్, మాజీ ఎంపీటీసీకే.వెంకటేశం మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి,జక్లపల్లి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి కరాటే విజేత 'మారియా బేగం'

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో ఇండియా,శ్రీలంక,నేపాల్ ,భూటాన్ దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో కింగ్ ఫోటోఖాన్ కరాటే డు ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి తో శిక్షణ పొందుతున్న మరియా బేగం సీనియర్ బాలికల విభాగంలో బంగారు పతకం సాధించిన బాలికల జూనియర్ కళాశాల విద్యార్థి మారియా బేగం ను మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ కౌసర్ జహాశాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తేవాలన్నారు.

దొంగలను పట్టుకున్న పోలీసులకు అభినందనలు

నవతెలంగాణ-పెబ్బేరు

ఓ షాప్‌లో దొంగతనం చేస్తున్న దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు. పెబ్బేరు బస్టాండు సమీపంలో మార్కెట్ యార్డ్‌కు చెందిన షట్టర్లలో ఎల్.నాగరాజు గౌడ్ అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ ఆఫీస్ నడుపుతున్నాడు. సోమవారం రాత్రి షట్టర్ తాళాలు పగలగొట్టి ఇద్దరు లోపలికి వెళ్లి దొంగతనం చేస్తుండగా, మరో వ్యక్తి బయట కాపలా ఉన్నాడు. గస్తీ లో ఉన్న పోలీసులు షట్టర్ ముందు ఉన్న వ్యక్తిని గమనించి దగ్గరికి వెళ్తుండగా అతడు పారిపోయాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు షట్టర్‌లోకి వెళ్లి లోపల ఉన్న ఇద్దరిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తెచ్చి కేసు నమోదు చేశారు. అప్రమత్తతతో దొంగలను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్, కానిస్టేబుల్ రవికుమార్, హెూంగార్డు కర్ణాకర్ గౌడ్, డ్రైవర్ మహేష్‌లను మంగళవారం ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి సన్మానించారు. ఈ విషయాన్ని స్థానిక ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డిని వివరణ కోరగా దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఎస్పీ అభినందించిన విషయం గుర్తు చేయగా గతంలో జరిగిన కేసు విషయంలో కానిస్టేబుల్స్‌ను అభినందించి ఉండవచ్చని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వనపర్తి



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని 6,15,17,22,25,27, 28, 30 వార్డులకు చెందిన 32 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్ కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు, నక్క రాములు, చీర్ల సత్యం సాగర్, సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవి యాదవ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, సత్యమ్మ శరవంద , విభూతి నారాయణ, జంపన్న, వినోద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులను ఆపాలి

• ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్



నిరసన వ్యక్తం చేస్తున్న ఆవాజ్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-వనపర్తి

అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మారణహెూమాన్ని తక్షణమే ఆపాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి జబ్బార్ డిమాండ్ చేశారు. ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనా భూభాగంపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారిందన్నారు. పాలస్తీనాపై దాడులను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి నాలుగు సార్లు తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పట్టించుకోలేదన్నారు. ఆయుధాలను అమ్ముకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. ఇది పాలస్తీనా మీద జరుగుతున్న దాడి కాదనీ, మానవాళి మీద, ప్రపంచ శాంతి మీద జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేసి పరోక్షంగా ఆ యుద్ధంలో భాగస్వామిగా మారిందని విమర్శించారు. ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా అండగా ఉండాలనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు మునీరుద్దీన్, వనపర్తి పట్టణ పెద్దలు వారిస్ మౌలానా, ఆవాస్ నాయకులు ఖలీల్, ప్రజా సంఘాల నాయకులు రాజశేఖర్, మహేష్, బాబు, రాము, ఐద్వా అధ్యక్షురాలు సాయి లీల, ఉమా, నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

• సీఐటీయూ నాయకులు పుట్ట ఆంజనేయులు



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్లకు, బకాయి పడ్డ పెండింగ్ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట బకాయి వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి మున్సిపల్ కార్మికులకు జూలై నెల వేతనాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలన్నారు. జూలై నెల వేతనాలు వెంటనే చెల్లించాలని, పంద్రాగస్టు రోజు సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనెలు ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని, సేఫ్టీ మెజర్స్ ఇవ్వాలని, కాళ్లకు నీకు బూట్లు, చేతులకు గ్లౌజులు ఇవ్వాలని, ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కార్మికుల జీతాలను వెంటనే చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. జీతాలు ఇవ్వకపోతే 15న నిరసన కార్యక్రమం చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ గౌరవాధ్యక్షుడు గడ్డం కురుమయ్య, పట్టణ అధ్యక్షుడు మౌలాలు, ప్రధాన కార్యదర్శి పి.గోపాల్, పట్టణ నాయకులు కే.మన్యం, సుమన్, జి .బాలస్వామి, భగవంతు, జి.రవి, బాలు, శేఖర్, జయమ్మ, చిట్టెమ్మ , సుశీలమ్మ జయలక్ష్మి , రేణుక తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాల ప్రతుల దహనం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో మంగళవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు నల్ల చట్టాల ప్రతులను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ మూడు నల్లచట్టాలను తెచ్చారని ఇది అత్యంత దుర్మార్గమైన, ప్రజా వ్యతిరేకమైన చర్య అని దుయ్యబట్టారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తెచ్చిన ఈ నల్ల చట్టాలపై వెనక్కి తగ్గకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ ప్రధాన కార్యదర్శి కుతుబ్, జిల్లా ఇన్చార్జి రమేష్ వంశీ ,జానీ ,వాజిద్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం కొత్త సుగురు గ్రామానికి చెందిన లక్ష్మన్న మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేలు, అదేగ్రామనికి చెందిన పెరాలసిస్ బాధితురాలు ఆశమ్మకి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయ కులు గంధం రాజశేఖర్, నరసింహనాయుడు, సురేందర్ గౌడ్, రాముడు, గోవిందు, మహేందర్ ఉన్నారు.

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని 19 వార్డుకు చెందిన జక్కుల నాగమ్మ మృతి చెందిం. విషయాన్ని స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎమ్మెల్యే మేఘారెడ్డికి తెలపగా స్పందించిన ఆయన చీర్ల విజయచందర్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఎస్టీ అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల కొరకు 2024 సంవత్సరానికి గాను ఎస్టి అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసి డెన్షియల్ పద్ధతిలో మెయిన్స్‌కు మెంటార్ గైడెన్స్‌తో పాటు ఒక ట్యాబ్, ఉచిత భోజన వసతి కల్పిస్తుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7382620487, 7093466985 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

తూతూ మంత్రంగా..

• స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహించినా పల్లెల్లో కనిపించని పరిశుభ్రత
• తహసీల్దార్ కార్యాలయంలో సైతం పేరుకు పోయిన చెత్తా చెదారం
• ఉన్నతాధికారులు పర్యవేక్షించినా ఫలితం లేదంటున్న జనం



గ్రామాల్లోని పరిసరాలను పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



బూసిరెడ్డిపల్లిలో ఇండ్లమధ్య పారుతున్న మురుగునీరు ..

ప్రతి గ్రామం పరిశుభ్రంగా.. పచ్చదనంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం తూ తూ మంత్రంగా కొనసాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించినా కొన్ని గ్రామాలు, కాలనీల్లో రోడ్లపై మురుగునీరు పారడం, చెత్తా చెదారం దర్శనమిస్తున్నాయంటున్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిశుభ్రత పచ్చదనం కోసం కోట్లు ఖర్చు చేస్తున్నా ఎక్కడి గొంగడి అక్కడే అనే చందగా మారిందంటున్నారు జనం..



మండల కేంద్రంలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్(ఫైల్)



బండిపల్లిలో వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారిణి (ఫైల్)



తాసీల్దార్ కార్యాలయంలో ఇలా..



బూసిరెడ్డిపల్లిలో రోడ్డు పక్కన



రేమద్దులలో..



తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో..

నవతెలంగాణ- పాన్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమ నిర్వాహణ కోసం పానగల్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు గాను ఒక ప్రత్యేకాధికారి, గ్రామానికి ఐదుగురు మండల, గ్రామస్థాయి అధికారుల బృందం పర్యవేక్షణలో ఐదు రోజుల పాటు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్, అద నపు కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి తో పాటు మం డల అధికారులు పరిశీలించారు. కానీ మండలంలో ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. తాసీల్దార్ కార్యాలయంలోనే చెత్త పేరుకుపోయి కంపు వాసన వస్తోందని, కార్యాలయం ఆవరణ పిచ్చిమొక్కలతో నిండిపోయిందని కార్యాలయానికి వచ్చిన ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలోని 10 గ్రామాల్లో పరిశుభ్రం లోపించిందని ముఖ్యంగా గిరిజన తండాలు, దళితవాడలు, బీసీ కాలనీల్లో పారిశుధ్య పనులు చేపట్టలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలంలోని శాగాపూర్ తండా రోడ్డు పక్కన పెంట కుప్పల గొంతుల్లో వర్షం నీరు నిలిచి దోమలకు నిలయంగా మారాయి. రేముద్దుల గ్రామంలో బ్రిడ్జి పక్కన కాలువల్లో పేరుకు పోయిన మురుగును తొలగించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. దళితవాడల్లో ఎక్కడ చూసినా చెత్తా, మురుగు అలాగే ఉందంటున్నారు. మందాపురం గ్రామం బస్టాండ్ సమీపంలో మురుగునీరు రోడ్లపై పారుతోంది. గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా అదుపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి, మండల అధికారులు పర్యవేక్షిచారు. అయినా గ్రామంలో పారిశుధ్యాన్ని నిర్మూలించ లేకపోయారని గ్రామస్తులు వాపోతున్నారు.

గ్రామాల సందర్శనకు వచ్చిన అధికారులకు తమ కాలనీల్లో ఉన్న సమస్యలను విన్నవించినా వారు పట్టించుకోలేదని దీంతో పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది సైతం తూ తూ మంత్రంగా పారిశుధ్య పనులు చేపట్టి చేతులు దులుపుకున్నారని మండలంలోని వివిధ గ్రామల దళిత, గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్న కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని కొనసాగించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కొనసాగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్లతో ఇటీవల జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ ఎక్కడా చెత్తా చెదారం లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేస్తామని తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన మండలాలు, గ్రామ పంచాయతీలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేయాలని సూచించారు. ఇందిర మహిళా శక్తి కింద స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ ఇచ్చి చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సురభి జిల్లాలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశించారు. చెత్తను రోడ్డు పైన, బయట పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని డీపీఓను ఆదేశించారు. గ్రామ రహదారి పొడవునా, లే అవుట్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీఓ, రమణమూర్తి, అడిషనల్ డీఆర్‌డిఓ నాగేంద్ర, డీఎల్పీవో రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడ్తున్న మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసి ఆక్సిజన్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి పరిసరాలతో పాటు శవాగారం, కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆక్సిజన్ ప్లాంట్, స్టాఫ్ రూమ్, పాథాలజి గదులను పరిశీలించారు. భారత్ ఫార్మా ద్వారా ఏర్పాటు చేస్తున్న నూతన ఆక్సిజన్ ప్లాంట్ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సైతం అప్పుడే పుట్టిన బిడ్డల వార్డుకు ఆక్సిజన్ సౌకర్యం అందించే విధంగా మరో ఆక్సిజన్ ప్లాంట్ నెలకొల్పాలని భారత్ ఫార్మా సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సుపరింటెండెంట్ రంగారావు, టి ఎస్ఎం. ఐడిఎం డిఈలు శివ, సాదిక్, ఆర్ఎంఓ ఉన్నారు.



ఆస్పత్రి పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

నైపుణ్యంతోనే వ్యాపారాభివృద్ధి

• మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు



నైపుణ్యంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పెబ్బేరు పురపాలక కేంద్రం చెలిమిల్ల వద్ద ఉన్న ఆర్ఎస్ వెల్డింగ్ వర్క్‌షాప్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021లో తన చేతుల మీదుగా ప్రారంభించిన ఈ షాపును తమ నైపుణ్యంతో ఎంతో అభివృద్ధి చేశారని నిర్వాహకులు కల్వరాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ మియా కుమారులు ఎండి రషీద్, ఎండి ముజీబ్ లను అభినందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, సినియర్ నాయకులు విశ్వరపం, సాయినాథ్, మేకల ఎల్లయ్య, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

• ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

నవతెలంగాణ -వీపనగండ్ల



కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే పెద్దపీట వేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ బ్యాంకు వడ్డీలకే సరి పెట్టిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం గతపాలనలో అభివృద్ధి జరగలేదని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు సారథ్యంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు, బీటీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.

కూలిన మట్టి మిద్దె- తప్పిన ప్రమాదం

నవతెలంగాణ -పెబ్బేరు

మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన మద్దెరి శారదమ్మ మట్టిమిద్దె మంగళవారం ఉదయం కూలిపోయింది. కూలిపోయే క్షణానికి ముందే శారదమ్మ ఇంట్లో నుంచి బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. భర్త మృతి చెందడంతో ఆమె కొడుకుతో కలిసి మట్టి మిద్దె ఇంట్లో జీవనం కొనసాగిస్తుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో కూలిపడిందని ప్రభుత్వం స్పందించి బాధితురాలికి ఆర్థిక సహాయం, ఇల్లు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, శేఖర్, బాలు, శ్వేతలను మంగళవారం జిహెచ్ఎం భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శికి...

మదనాపురం: మండలం దుప్పల్లి గ్రామానికి ఇటీవల బదిలీపై వచ్చి న పంచాయితీ కార్యదర్శి తిర్మలాయపల్లె రాజేష్‌ను గ్రామ నాయకులు, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు శివకేశవనాయుడు, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్తలు జిలేఖ, సలీమ, శాయాది, భాగ్య రాణి, నాయకులు రాములు, మాసన్న, ప్రవీణ్ చారి,మహేందర్ యాదవ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలంటూ ప్రజాసంఘాల ధర్నా



ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం, కొర్లకుంట గ్రామాల మీదుగా వనపర్తికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ మంగళవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, మహిళా సంఘం ఆధ్వర్యంలో కొర్లకుంట క్రాస్ రోడ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు ఎం.కృష్ణయ్య, సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ బొల్లారం, కొర్లకుంట గ్రామాలకు కరోనా కంటే ముందు బస్సు సౌకర్యం ఉండేదని కరోనా వచ్చిన తర్వాత బస్సు నిలిపివేశారన్నారు. ఇప్పటి వరకు బస్సును పునరుద్ధరించకపోవడంతో విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని అనేకసార్లు వనపర్తి, కొల్లాపూర్ ఆర్టీసీ అధికారులకు విన్నవించినా, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆ గ్రామాల ప్రజలు, విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టామన్నారు.

రెండు గంటల పాటు బస్సులు నిలిపి వేయడంతో వనపర్తి డిపో సీనియర్ అధికారి వచ్చి పది రోజుల్లోగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హా మీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్ర మంలో కొర్లకుంట మాజీ సర్పంచ్ నారాయణ, రైతు సంఘం మండల నాయకులు బాలగౌడ్, డివైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వై.నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వి.కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు రంగస్వామి, తిరుప తయ్య ,రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పీన్నెంచెర్ల గ్రామానికి చెందిన అజ్జపాగ మనెమ్మ కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు కేశం నాగరాజు గౌడ్ మంగళవారం బాధితురాలుకి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణకాంత్, మన్మోహన్, కిరణ్ కుమార్, వినోద్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

మదనాపురం: మండలంలోని దుప్పల్లి గ్రామ ఆంజనేయ స్వామిఆలయాభివృద్ధికి దాతలు, గ్రామస్తులు సహకరిం చినట్లు ముమ్మల్ల మహేందర్ వాల్మీకి తెలిపారు. మంగళవారం దాతలు అంద జేసిన డబ్బుతో ఆలయ పరిసరాల్లో కాంక్రీట్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేస్త్రి మాసన్న, మండ్ల రాములు, మేస్త్రి మహేందర్, మాసన్న, వి.అంజన్న మహేందర్,తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

ఆత్మకూర్: హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన విజయోత్సవ ర్యాలీకి ఆత్మకూరు పట్టణం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు శ్రీనివాసులు, జిల్లా ఎంఎస్పి నాయకులు అజపాగ లక్ష్మణ్, జిల్లా నాయకులు సోంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణకుమార్, కిషోర్ ,జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చింత ఆంజనేయులు

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుతో కలిసి ఆయన మంగళవారం ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న పలువురు రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి గదిలలో ఫ్యానులు సక్రమంగా లేకపోవడం వల్ల దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ స్వీపర్స్‌కు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గత 8 నెలల నుండి వేతనాలు రాక గ్రామ పంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని కార్మికుల వేతనాలు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీ, మహేష్, చందు, చిన్నమ్మ, పద్మ, చిన్న నరసింహ, కృష్ణయ్య, శ్రీకృష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి : బీఆర్ఎస్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని కుడికిల్ల బీఆర్ఎస్ నాయకులు ఐదో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా డి.శేఖర్, రమేష్, అర్జున్, మహేష్, శివసాయి మాట్లాడుతూ తెలంగాణలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచినప్పటికీ నాటి నుండి నేటి వరకు ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. ఐదో వార్డులో మొత్తం మురికి కుప్పని తలపిస్తున్నాయి. కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చల్లె నాధుడు కూడా కరువైపోయాడు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బంగ్లాదేశ్‌లోని భారతీయులపై దాడులు ఆపాలి

• బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి

నవతెలంగాణ-వెల్దండ

బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపే విధంగా ఆ దేశ అధ్యక్షుడితో,మనదేశ ప్రధానమంత్రి చర్చలు జరిపి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనీ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో పరిపాలన అస్థిరత నెలకొన్న సందర్భంగా ఇదే అదునుగా భావించి అక్కడ మైనారిటీగా ఉన్న ప్రజల పట్ల, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఆచరించే వారి పట్ల అక్కడ ఉన్న కొన్ని సంఘవిద్రోహ శక్తులు మూక దాడులు చేస్తూ మహిళలను, పురుషులను, పిల్లలను తీవ్రమైన భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి రక్షణ కల్పించి శాంతియుత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆన్‌లైన్ పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్సై

నవతెలంగాణ-వెల్దండ

ప్రజలు అపరిచిత కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్సై కురుమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వివిధ రకాల యాప్‌లు , లింకులు వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు పంపించి ఆన్‌లైన్ మసాలాకు పాల్పడుతున్నారన్నారు. అలా గుర్తు తెలియని నెంబర్ల నుండి వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదన్నారు. ఆశకు పోయి ఆ లింకులను ఓపెన్ చేస్తే మీ ఫోను హ్యాక్ చేసి మీ ఖాతాలలోని డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫ్రాడ్ కాల్స్‌కు స్పందించకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి జిల్లా అధికారిగా ధనరాజ్

అచ్చంపేట : జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఉప సంచాలకులుగా ధనరాజ్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని, వారం వారం పాడి రైతులకు పాల బిల్లులు చెల్లించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అచ్చంపేట పాల సీతలీకరణ కేంద్రం మేనేజర్ కృష్ణ ఉన్నారు.

నేడు వ్యవసాయ కార్మిక సమావేశం

నవతెలంగాణ-ఉప్పునుంతల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారం 11గంటలకు నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి నరసింహ హాజరు అవుతున్నారాన్నారు. జిల్లా కమిటీ సభ్యులు అందరూ, గ్రామీణ ఉపాధి సీనియర్ మెట్లు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఆలూరి రాములు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాలు...

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, రామాపురం గ్రామ నివాసి కలమూరి వెంకటయ్య కుమారుడు పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఎనుముల వెంకటేష్ యాదవ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సామాజిక నాయకులు ఆకునమోని చంద్రయ్య యాదవ్ ఉన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం, గంగధారీ శేఖర్‌లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ కుమార్ గ్రామానికి వెళ్లి మంగళవారం పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గున్నేళ్ల శ్రీనివాస్, రమేష్ యాదవ్, నారాయణ నాయక్, మాజీ సర్పంచులు అంతయ్య, యాదయ్య , గ్రామస్తులు వెంకోబా, బాలకృష్ణ, జంగయ్య, రమేష్, నాగరాజు ఉన్నారు.

తోటి ఉద్యోగులకు వీడ్కోలు

నవతెలంగాణ-కందనూలు

పెద్ద ముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశేష సేవలు అందించి సాదారణ బదిలీపై వెళ్లిన ఉద్యోగులు కేశవులు ఎంపీహెచ్ఈఓ, రజితమ్మ ఎంపీహెచ్ఎస్, శంకరమ్మ ఏఎంపీహెచ్ఎస్, రేవతి స్టాఫ్ నర్స్, లక్ష్మమ్మ ఏఎన్ఎంలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, అర్ఎంఓ డా.దశరథ్, వైద్య అధికారులు హాజరై సన్మానించి, వారి సేవలను కొనియాడారు.

బిజినేపల్లి : విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులతోనే ఉత్తమ సమాజ ఉద్ధరణ సాధ్యమవుతుందని మాజీ సర్పంచ్ గంగారం ఆశోక్ అన్నారు. మండలంలోని పోలేపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో మంగళవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రాధాకృష్ణ, చంద్రశేఖర్, అహ్మది బేగంలను శాలువాలు. పూలమాలలతో ఘనంగా సన్మాంచి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాసులు, లలిత, పంచాయతీ కార్యదర్శి బ్యూలా, గంగారం శ్రీశైలం, కుమార్, శివ, మహేందర్, జి.వెంకటయ్య మల్లేష్, శ్రీనివాసులు, కురుమయ్య ఉన్నారు.

పెంట్లవెల్లి : ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఎంపీవో భరత్‌లు బదిలీపై వెళ్లడంతో మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ప్రస్తుత ఎంపీడీవో దేవేందర్, కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో సీసీ కెమెరాల ఏర్పాటు : ఎఫ్ఆర్ఓ

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ రేంజ్ పరిధిలో వన్య ప్రాణుల సంతాన ఉత్పత్తి జరిగే సమయం కావున అటవీ పరిసర గ్రామాల ప్రజలు, అడవులలోని పోకుండా మంగళవారం సీసీ కెమెరాలు నిఘాలో పెట్టినట్లు, కొల్లాపూర్ అటవి శేత్ర అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. మనుషులు, పశువులు, గోర్లు మేకలు అడవి లోపలికి వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేవు, కాబట్టి అటవీ అధికారులకు ప్రజలు సహకరించాలని రేంజర్ కోరారు. అదేవిధంగా ముజీబ్ ఘోరీ సెక్షన్ ఆఫీసర్ సిబ్బంది కెమెరాలు కట్టారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-అచ్చంపేట



317 జీఓ బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కుర్ర శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులలో తాత్కాలికంగా విద్యా వాలంటీలను భర్తీ చేస్తూ, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి కానీ, ప్రీ ప్రైమరీ తరగతులను అంగన్వాడీ స్కూల్స్‌లో నిర్వహించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఎల్‌కేజీ నుండి మూడో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహిస్తూ అదనపు టీచర్లను కేటాయించాలని, 30శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు వెంటనే చెల్లించాలని, అన్ని పాఠశాలలో స్కావెంజర్లు, స్వీపర్లను వెంటనే నియమించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో గుడ్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు హనిరోరియం పెంచాలని, 2024-25 సంవత్సరానికి స్కూల్ గ్రాంట్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అకాడమిక్ సెల్ సబ్ కమిటీ సభ్యులు రాములు, సీనియర్ నాయకులు, బాల్ రాం, బాబురావు, బిక్కులాల్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలి

• రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దినసరి సీతక్క

నవతెలంగాణ-కందనూలు



గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టరు జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో జిల్లాస్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు బాగా కష్టపడ్డారన్నారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15న సన్మానిస్తామని చెప్పారు. గతంతో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని, కానీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. మండలాల వారిగా రివ్యూలు చేసి సమగ్ర నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం-పచ్చదనం' డ్రైవ్ కొనసాగుతుందన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య లోపాలపై పత్రికల్లో వార్తలు వస్తే సరిదిద్దాలన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నారు. జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం 3గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలన్నారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, జడ్పీ సీఈవో దేవ సహాయం, అదనపు డీఆర్‌డీఏ రాజేశ్వరి పాల్గొన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడింది

• ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఆనాడు రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచారని గుర్తు చేశారు. రాజ్యాంగం వల్ల అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశ నిలవడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తిమ్మరాసి పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అంబేద్కర్ లాంటి మహానుభావుల విగ్రహాలు గ్రామాలలో ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ తరాలకు మంచి సందేశం ఇచ్చిన వరం అవుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ రవీందర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

• రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్

నవతెలంగాణ - తెలకపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ హరేకృష్ణ సంస్థకు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ వాటిని వెనక్కి తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 21న హైదరాబాదులోని కమిషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు, మండల కార్యదర్శి ప్రశాంతి, కోశాధికారి పుష్ప, సీఐటీయూ మండల నాయకులు విజయ్ గౌడ్,





సరస్వతి, పార్వతమ్మ, నేరేడు చెన్నమ్మ, లక్ష్మి, బంగారమ్మ, రాములమ్మ, పద్మ, గోవిందమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకురాలు అనురాధ, నిర్మల, యాదమ్మ, అలివేలు, షమీం, సైదా బేగం, బుచ్చమ్మ, కొండమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వంగూరు : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేటు సంస్థల హరే రామ హరే రామ స్వచ్ఛంద సంస్థకు అప్పగించ వద్దని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మండల ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్‌కు సమస్యతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కలమ్మ, మండల కార్యదర్శి తిరుపతయ్య, మండల నాయకురాలు భారతమ్మ, బుచ్చమ్మ, పద్మమ్మ, రాజేశ్వరి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

• ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కందనులు



వైద్య రంగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆశా వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందుఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేల ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి 10 నెలలవుతున్నా ఇప్పటివరకు ఆశ వర్కర్ల సమస్యలపైన ప్రభుత్వం మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా ఆశ సమ్మె సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాలకు వచ్చి మేము అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట్లాడకపోవడం సరైన పద్ధతి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఇస్తామన్న ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, అలాగే ఎగ్జామ్ పెట్టే పద్ధతి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, వరలక్ష్మి, భాగ్యమ్మ, రాధా, కృష్ణవేణి, అలివేల, మంజుల, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలి

• ఎస్సై లెనిన్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు

నవతెలంగాణ-ఉప్పునుంతల



గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్సై లెనిన్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై కార్యాలయంలో ఎస్సై లెనిన్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరమన్నారు. దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తి, సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నదన్నారు. యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందించడానికి మరింత కృషి చేయాలనీ మత్తులేని సమాజాన్ని నిర్మించే ఈ కృషిలో డీవైఎఫ్ఐ మంచి పాత్ర పోషించాలని అందులో అందరూ భాగస్వా మ్యం కావాల న్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుజ్ఞాన్, శివనీల, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు శేఖర్, సహాయ కార్యదర్శి సాయి, ఆంజనేయులు, రాములు, నాయకులు కొండల్ పాల్గొన్నారు.

కేఎల్ఐ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేయండి

• కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ-వెల్దండ

కేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా కల్వకుర్తి నియోజక వర్గంలోని చివరి ఆయకట్టు ప్రాంతాలైన నాగిల్ల వరకు సాగునీరు అందించేందుకు ప్రాంత ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుండాల సమీపంలో కేఎల్ఐ డీ-82 కాలువను పరిశీలించారు. కృష్ణానది ఉప్పొంగుతున్న కల్వ కుర్తి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కృష్ణానది నుండి కాల్వల ద్వారా నీరు రావడం ఆలస్యానికి కారణం ఏందో అర్థం కావడం లేదన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కాలువలకు మరమ్మతు చేసి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు సాగునీరు అందించాలన్నారు. కేఎల్ఐ ప్రాజెక్టు వెంబడి ఎక్కడ రిజర్వాయర్లు లేవని రిజర్వాయర్లు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. కేఎల్ఐ సాగునీటి ప్రాజెక్టులు, పంటలు, పొలాల స్థితి, కాలువల మరమ్మత్తులు, అలుగులు, తూములు వంటి మరమ్మతుల కోసం ప్రణాళిక వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఇందు కారణం గానే రైతులకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, భాస్కర రావు, తిరుమల్ రావు, రవి, హనుమంతు నాయక్, అశోక్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలు

కందనూలు : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, స్వతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భ వేడుకలను ఆగస్టు నెల మొత్తం పురస్కరించుకొని ఈ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 89 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా, విద్యా రంగల సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశముని ఆంజనేయులు, బాలపీర్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు



రికార్డులను పంపిన అధికారులు

నవతెలంగాణ-కోడేరు

సోమవారం 'సమస్యలతో సతమతం' వార్తపై వచ్చిన కథనానికి ప్రతిస్పందనగా కోడేరు మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి ఏదుల మండల తహసిల్దార్ కార్యాలయానికి భూ రికార్డులను పంపినట్లు తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. గత కొంతకాలంగా భూ రిజిస్ట్రేషన్లు కాక రెండు మండలాల మధ్య నలిగిపోతున్న ఐదు గ్రామస్తుల ఆవేదనను నవతెలంగాణ పత్రికలో ప్రచురితం కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆరోపణ

నవతెలంగాణ-అచ్చంపేట

భూమి సమస్య బాగా పరిష్కారం కోసం అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్టులో కేసు నడుస్తుంది. మండల పరిధిలోని లింగోటం గ్రామ శివారులో 121అ, 134ఇ, 136ఇ, 143ఇ, 137ఇ, 120/అ1, సంబంధించిన సర్వే నెంబర్లను గత ఏడాదిగా రెవెన్యూ అధికారులు హోల్డ్‌లో పెట్టారు. కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారులను పై సర్వే నెంబర్లను హోల్డ్‌లో నుంచి తొలగించారని బాధితులు ఆంజనేయులు, శ్రీనివాసులు, ప్రభాకర్, సూర్యకళ, విజయలక్ష్మి, హైమావతిలు ఆరోపించారు. మొత్తం 20 ఎకరాల 32 గుంటల భూమి ఉంది. కుటుంబ సభ్యులు ఎవరు కూడా రాజీ పడలేదు. కేసు అచ్చంపేట కోర్టులో పెండింగ్‌లో ఉంది. భాగ పరిష్కారం కాలేదు. కానీ కొంత భూమిని హోల్డ్‌లో నుంచి ఎలా తొలగిస్తారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే నివాళి

కల్వకుర్తి : మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన సింగల్ విండో మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం గ్రామంలో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్‌గా ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు.

దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్నిస్తాయి : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

ఉపకరణాలు దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్నిస్తాయని డీఈఓ గోవిందరాజులు అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షా అభియాన్, కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(అలింకో) సంయుక్తాధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత పరికరాల అందజేత కోసం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 18 ఏళ్ల లోపు 102 మంది దివ్యాంగులకు దాదాపు 12లక్షల విలువ చేసే చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిల్ మొదలైన 233 ఉపకరణాలు కృత్రిమ అవయవాల తయారీ సంస్థ(ఆలింకో) నుంచి వచ్చిన తర్వాత అర్హులకు మరో ప్రత్యేక సమావేశం నిర్వహించి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా విలీన విద్య కో-ఆర్డినేటర్ వెంకటయ్య, డాక్టర్లు వరుణ్, అవినాష్, మోహన్, ఐఈఆర్పిలు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'పాఠశాలల అభివృద్ధే మంత్రి జూపల్లి లక్ష్యం'

పెద్దకొత్తపల్లి : నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలల అభివృద్ధి చేయంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేస్తున్నారని జూపల్లి యువసేన తాలూకా నాయకుడు శివ రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జూపల్లి యువసేన తాలూకా నాయకుడు శివ రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పాఠశా ల స్థితిగతులను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడీటీసీ నారాయణరావు, మాజీ ఎంపీటీసీ వడ్డే వెంకటయ్య, మాజీ సర్పంచ్ కోల సత్యానారాయణ, మాజీ సర్పంచ్ కుందేల పద్మ పరశురాముడు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, నగేష్, కొత్తపేట అర్జున్, బోయ రాజు, కృష్ణ, బి.రాముడు, మల్లేష్, సత్తీ, రమణ, కుస్మాకర్, డి.రవి, కే.హన్మంతు, రాజు, ఖాసిం, సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి గుర్తుతెలియని మహిళ మృతి

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండలంలోని నేరాలపల్లి గ్రామంలో మంగళవారం గుర్తుతెలియని మహిళ చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. గ్రామ సమీపంలో ఉన్న నడుపులమ్మ చెరువులో మహిళ మృతి చెందడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గాలి వానకు నేలకొరిగిన చెట్లు, స్తంభాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండల పరిధిలోని చేగుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం గాలివానకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. చీకటైనా ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులు పడిపోయిన చెట్లను తొలగించి విద్యుత్ వైర్లను సరి చేశారు. గ్రామంలో 20 ఇళ్లకు పైగా విద్యుత్తు నిలిచిపోయింది. విరిగిన కరెంటు స్తంభాల తొలగించి వెంటనే కొత్త స్తంభాల ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే మండల కేంద్రంలో చెట్లు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ నిలిచిపోయింది.

వృద్ధాప్య వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కార్వంగ గ్రామంలో బుధవారం నిర్వహించే ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక ఆయుర్వేద ఆస్పత్రి దగ్గర నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ వయోవృద్ధుల అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరం డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని రోగులు వైద్య శిబిరానికి వచ్చేటపుడు తప్పకుండా ఆధార్ కార్డును తీసుకురావాలని వారు తెలిపారు.



సావనీర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - నారాయణపేట

భారత స్వాతంత్ర సమరయోధులు, వ్యవసాయ కార్మిక ఉద్యమనేత హరికిషన్ సింగ్ పేరిట ఢిల్లీలో చేపట్టిన స్మారక భవనం నిర్మాణ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని ఉపాధికూలీల సమస్యలు, భూముల సమస్యలపై, మేధావుల వ్యాసాలతో, రాష్ట్రంలో చేపట్టిన ప్రజాపోరాటాల దృశ్యాలతో తీసిన కలర్ ఫుల్ సావనీర్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజలపక్షాన నిస్వార్థంగా పోరాటాలు చేసే వారికి కార్యాలయాలు చా లా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ప్రకాష్, హన్మంతు, వెంకటప్ప, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బండి వేణుగోపాల్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత ..



నారాయణపేట మండలం పేరపళ్ల గ్రామానికి చెందిన బీ.అనంతయ్య గత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని అనంతయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డికి విన్నవించారు. దీంతో ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే రెండు లక్షల యాభై వేలు రూపాయలు మంజూరు చేయించారు. అందుకు సంబందించిన ఎల్వోసి కాపీని మంగళవారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ ఎంపీటీసీ శంకర్, వెంకటప్ప, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నవ తెలంగాణ - ఊట్కూర్

సకాలంలో విద్యార్థులకు సరిపడా యూనిఫామ్ అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని స్కూల్ యూనిఫార్మ్ కుట్టు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. పని విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు ఎంపీడీవో, ఎంపీవోతో సమావేశమై పాఠశాలలలో కిచెన్ , గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షపు నీరు ఇంకుడు గుంతల ద్వారా ఇంకిపోయేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ. ఆర్. డీ. ఎ. , ఎంపీడీవో ధనంజయగౌడ్,వెలుగు ఏపీఎం నిర్మల, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ - కృష్ణ

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.2 లక్షల 50 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్ వెల్ సిస్టం వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో నీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంతో గ్రామాలు పరిశుభ్రత చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆనంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై.. సామాజిక తనిఖీ



నవ తెలంగాణ - క్రిష్ణా

3వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా డీఆర్డీవో పీడీ మొగలప్ప హాజరయ్యారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో 2023 నుంచి 2024 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపపై సమీక్ష నిర్వహించారు. మండలంలో ఆయా గ్రామంలో జరిగిన వివిధ పనులపై రూ.10909312 కోట్ల రూపాయలకు సంబంధించిన తనిఖ బృందం నివేదికను చదివి వినిపించారు. ఉపాధి హామీ పనుల్లో చేసిన కూలీల పేర్లను హాజరు పట్టికలో ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో సరిగా నమోదు చేయకపోవడంతో కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు. ఇలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని డీఆర్డీవో అధికారులకు సూచించారు. కూలీలకు అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. కూలీలకు రావలసిన డబ్బులు అందిచే విధంగా కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్మన్ కే నాగిరెడ్డి, డీఆర్డీఏ రామకృష్ణారెడ్డి రామ కృష్ణారెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఎంపీ విజయలక్ష్మి, ఎస్ఆర్పీ, డీఆర్పీలు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు,టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పేటలో బంద్ ప్రశాంతం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో మంగళవారం హిందూ ఐక్యవేదిక సంఘాలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. వివరాల్లోకి వెళితే .. బంగ్లాదేశ్ లో హిందువులపై మానభంగాలు,హత్యలు, దౌర్జన్యాలు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు, మారణకాండకు నిరసనగా హిందూ ఐక్య వేదిక సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలు, సినిమా హాళ్ళు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఎప్పటికీ సరాఫ్ బజారులో కిటకిటలాడే ప్రజలతో కిక్కిరిసిపోయే రోడ్డు మంగళవారం బంద్ నేపథ్యంలో జనాలు లేక సరాఫ్ బజార్ రోడ్డు నిర్మానుష్యంగ మారింది.

జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందు పాటిం చాలని ద్విచక్ర వాహన ర్యాలీలు నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలు మానభంగాలు ఆపాలని హిందూ ఐక్యవేదిక నాయకులు డిమాండ్‌చేశారు.పార్టీలకతీతంగాపట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీకి వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

తమ గ్రామ రోడ్డు పూర్తిగా గుంతల మాయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని,వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని కొత్తపల్లి గ్రామస్తులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపీ డీకే అరుణకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మట్టి రోడ్డు ఉండడంతో గుంతల మయంగా మారి వర్షాకాలంలో బురదమయంగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొ న్నారు. ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీటీ రోడ్డు మంజూరు చేసేవిధంగా చూడాలని గ్రామస్తులు కోరారు.

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను..

స్వచ్ఛంద సంస్థకు అప్పగించొద్దు : సీఐటీయూ



నారాయణపేటలో..



ఊట్కూర్‌లో..

నవతెలంగాణ - నారాయణపేట /ఊట్కూర్

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ఆలోచనను ముఖ్యమంత్రి విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు.మంగళవారం పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విదుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలో భాగంగా నారాయణపేట జిల్లా విద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కష్టానికి, నష్టానికి మధ్యాహ్నం భోజనం బడి పిల్లలకు వండి పెడితే మన రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ.. హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పేందుకు ఆలోచన చేయడం సరైనది కాదని, కార్మికులకు నష్టం కలిగించే ఆలోచనలు ముఖ్యమంత్రి వెంటనే విరమిం చుకోవాలని కోరారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్నా మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మధ్యాహ్న భోజన కార్మి కులకు కనీస వేతనం రూ.10 వేలు అమలు చేయాలని డి మాండ్ చేశారు. పాఠశాలలో వంట గదులు, నీటి సౌకర్యం, వంట పాత్రలు, తదితరు కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు యూనిఫాం కేటా యించా లన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పౌష్టికాహారం అందాలంటే తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. మధ్యా హ్న భోజన కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌక ర్యాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తే ఆగస్టు 21న హైదరాబాద్ లోని విద్యా కమిషనరేట్ ముందు ధర్నా చేపడ్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈవో మమ్మద్ ఘనీకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు జయంతి, , నాయకులు వెంక టమ్మ,సత్యమ్మ సుశీలమ్మ భారతమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరేరామ.. హరే కృష్ణ ఫౌండేషన్‌కు అప్పగించే ప్రతిపాదనను వెంటనే ఉపసంహ రించుకో వాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చింత రవికి మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, నాయకులు జమీర్ అలీ , రాజశేఖర్, వెంకటప్ప మాట్లాడుతూ జూలై 27న రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ.. హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశమై సెంట్ర లైజ్ కిచెన్ ద్వారా ఉదయం టిఫిన్ , మధ్యాహ్నం భోజనం రాష్ట్ర వ్యా ప్తంగా అమలు చేసేందుకు అధ్యయనం చేయాలని సూచి ంచిన విషయాన్ని గుర్తు చేశారు. కొడంగల్‌లో సెమి రెసి డెన్ పైలెట్ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయని, రా నున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు అధ్య యనం చేయాలని సూచించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇది సరైందికాదని, వెంటనే ప్రతిపాదనలను ఉప సహరించు కోవాలన్నారు. కార్మికులకు సకాలంలో బిల్లులు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు, కార్మికుల వేతనం నెలల తరబడి పెం డింగ్‌లో ఉందన్నారు. పాఠశాల లోనే కార్మికులు వం డడం ద్వారా వేడివేడి ఆహారం తినడానికి అవకాశం ఉంటుందని అనేక అధ్యా యాలు తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పదివేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో నిత్యం శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు సేవలు అందించాలని, నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్లతో ఆఫ్ ఇయర్లీ నేర సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టి"గషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై అధికా రులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రేవ్ .. నాన్ గ్రేవ్ కేసులలో విచారణ చేసేటప్పుడు ఏ విధంగా చేయాలి.. ఏ ఏ అంశాలు కోడికరించాలనే తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేసి జిల్లాకు పేరు తేవాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉం డాలని, పూర్తి పారదర్శకంగా కేసు విచారణ చేయా లన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయా లన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచా రణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయా లన్నారు. లాంగ్ , పెండింగ్ కేసులు త్వరగా ఛేదిం చాలన్నారు. కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి ప్రజల మన్ననలు పొందా లన్నారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సాధిం చాలని పాత నేరస్తులు జైలు నుంచి విడుదలైన వారి పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై సీసీ కెమెరాల ఆవశ్యకతపై గ్రామాలు, పట్టణాలలో ఆయా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 17 తేదీన కోస్గిలో మెగా జాబ్ మేళా ఉన్నందున యువతకు అవగాహన కల్పించి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, హైవే, నేషనల్ హైవేల పై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకుఅవగాహన కల్పించాలని, సెప్టెంబర్ 1 నుంచి జిల్లా పరిధిలో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించి ఆకస్మిక వాహనాల తని ఖీలు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్ కేసులపై దృష్టి సాధించాలని వెంటనే ట్రేస్ చేయాలని సూచించారు. సామాజిక అంశాలపై లోకల్ పోలీ సులు, షీ టీమ్స్, పోలీస్ కళాబృందం విస్తృ తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ లు శివ శంకర్, దస్రు నాయక్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, కుర్మ య్య, బాల వెంకట రమణ, రామ్ లాల్ , రమేష్, ఎస్ ఎం నవీద్, మురళీ, బాగ్య లక్ష్మీరెడ్డి, స్టేషన్ రైటర్లు తది తరులు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులకు రివార్డులు

నవతెలంగాణ - నారాయణపేట /మరికల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులలో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష (లైఫ్) పడిందని రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించారని అని ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుల ఇన్వెస్టిగేషన్ అధికారులను సీఐ లు రామ్ లాల్, శ్రీకాంత్ రెడ్డిలను డీజీపీ అభినందించి ప్రశంసా పత్రాలను సమర్పించారు. నారాయణపేట జిల్లాలో నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ పోలీస్ స్టేషన్ల లో 6 నెలల్లో గ్రేవ్, నాన్ గ్రేవ్ మొత్తం12 కేసులలో నేరస్తులకు శిక్ష పడడం జరిగిందని, అందులో బాగా పనిచేసి అధికారులను డీఎస్పీ ఎన్. లింగయ్య ను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆకుల బాలప్ప, విజయ్ శ్రీధర్ లను సీఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, దస్రు నాయక్ , ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్, మురళీ, బాల వెంకటరమణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ శంకరయ్య, కోర్టు డ్యూటీ అధికారులు విజయ్ కుమార్, అరవిందు వీరప్ప, హెచ్ జి నరసింహలను ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి రివార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని గుర్తించడం జరుగుతుందని వారికి ప్రోత్సాహకరంగా రివార్డులు, అవార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకిత భావంతో విధులు నిర్వర్తించి, ప్రజలకు ఎల్లవేళల సేవలు అందించాలని, అంకితభావంతో విధులు నిర్వర్తించే వారికి డిపార్ట్మెంట్లో గుర్తింపు ఉంటుందన్నారు.

సెప్టెంబర్ 14న లోక్ అదాలత్

నవ తెలంగాణ - నారాయణపేట

సెప్టెంబర్ 14న శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. మంగళవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని, ప్రజలు సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారా యణపేట, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారా యణపేట, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్ లలో ఈ పెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6,500 కేసులను టార్గెట్‌గా ఇవ్వడం జరిగిందని, అట్టి కేసులపై ఆరాతీశారు. ప్రతి ఎఫ్ఐఆర్ ఇంపార్టెంట్ అని జడ్జి తెలిపారు. అన్ క్లైమేడ్ ప్రాపర్టీస్‌పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా డి ప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ లింగయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 14న జ రిగే జాతీయ లోక్ అదా లత్ లో న్యాయమూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టు కొని 80 నుంచి 90 శాతం వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్క రిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు జి శ్రీనివాస్, మహ మ్మద్ ఉమర్, జాకీయ సుల్తానా, లింగయ్య డీఎస్పీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్, బాలప్ప, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత చదువుల కోసం.. ఆర్థికసాయం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నియోజకవర్గ పరిధిలోని కోయిలకొండ మండలం వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పాతర్ల గడ్డ తండావాసి నిరుపేద కుటుంబానికి చెందిన రాజు నాయక్ తనకు ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని చిత్తూరు జిల్లాలో శ్రీ సిటి కాలేజీలో ట్రిబుల్ ఐ.టీ (ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) కోర్స్ లో సీటు వచ్చింది. మంగళవారం ఫీజు చెల్లించడానికి చివరి తేదీ రూ. 2 లక్షల ఫీజు కట్టాలని, లేనిచో సీటు వేరొకరికి కేటాయిస్తామని కాలేజీ యాజమాన్యం చెప్పడం జరిగిందని తనకు చదువుకోవడం అంటే ఇష్టమని ఇంత వరకు చదువుకున్నానని, ప్రస్తుతం 2 లక్షల 48 వేలు ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నానని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిచర్ రెడ్డిని కలిసి వివరాలు వెల్లడించారు. వెంటనే స్వయంగా తన చేతిమీదుగా డబ్బును అందజేశారు. సోమవారం రాత్రి సివిఆర్ భవన్ లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిని విద్యార్థి బనావత్ శ్రీనివాస్ తన తల్లితో కలసి ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఎలాగైనా తన చదువు ఆగకుండా చూడాలని కోరడంతో ఆ విద్యార్థికి చదువు కోవాలనే తపనకు, అతడి ఆర్థిక పరిస్థితికి చలించి పోయిన మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు సమయం లేకపోవడంతో, మరో ఆలోచన లేకుండా వెంటనే కొంత మొత్తంలో నగదును ఆ విద్యార్థి రాజు నాయక్ కు అందజేశారు. తన మేనమామ చేసిన మంచిని చూసి అదే స్ఫూర్తితో అక్కడే ఉన్న నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి సైతం ఆ విద్యార్థికి నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. తమ నాయకులు చేసిన మంచి పనికి తాము కూడా భాగస్వామ్యం అవుతూ అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు వివిధ మండలాల,పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు స్పందించి తాము సైతం తమ నాయకుల బాటలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి తల కొంత ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం చేశారు. ఫీజు కట్టేందుకు అవసరమైన రెండు లక్షల నలభై ఎనిమిది వేలరూపాయలకు గాను లక్ష డెబ్బై మూడు వేల రూపాయలు నగదు జమ చేసి స్ఫూర్తిని చాటారు. అనంతరం ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి విద్యార్థి బనావత్ శ్రీనివాస్‌కు , వెంట వచ్చిన అతడి తల్లికి మొత్తం1.73 లక్షల రూపాయలను అందచేశారు. ఇంటికి చేరుకోడానికి ఆలస్యం కావడంతో బైక్ పై రాత్రి వేళ వెళ్లకుండా, సివిఆర్ భవన్ లో ఇరువురికి భోజనం బస ఏర్పాటు చేయించి వారిని మంగళవారం ఉదయమే సొంత గ్రామానికి ఎమ్మెల్యే పంపించారు. సమస్య వస్తే పరిష్కారం చూపడమే కాకుండా ఆపద వస్తే ఆదుకోవడం కూడా చేయాలనే మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అమలు చేసి చూపించిన విధంగా అందరు స్పందించి నిరు పేద విద్యార్థి చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
నమ్మక తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం ఆగస్టు 14, 2024 www.navatelangana.com

'స్వచ్ఛదనం - పచ్చదనం'ను కొనసాగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నవ తెలంగాణ - నారాయణపేట

మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఆపకుండా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని కొనసాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ. అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల జరిగిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమాన్ని ఇకముందు కూడా కొనసాగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ ఎక్కడా చెత్తా చెదారం లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన గ్రామ పంచాయతీ నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇందిర మహిళా శక్తి కింద షెడ్యూల్డు కులాలు, తెగల ప్రాంతాల్లో ఇంకా ఎవరైనా స్వయం సహాయక బృందాలు సభ్యత్వం లేని వారిని గుర్తించి సభ్యత్వం చేర్పించాలని సూచించారు.స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ ఇచ్చి చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఆగష్టు 5 నుంచి 9 వరకు నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన మండలాలకు, గ్రామ పంచాయతీలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు ఇవ్వాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ నారాయణపేట జిల్లాలో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. అనంతరం అదనపుకలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, ఫ్రై డే - డ్రై డే కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశించారు. చెత్తను రోడ్డు పైన, బయట పడేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని డిపిఓ ను ఆదేశించారు. గ్రామ రహదారి పొడవునా, లే అవుట్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటించాలసి ఆదేశించారు. మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన



నవతెలంగాణ - గట్టు

కలెక్టర్ బీ ఎం సంతోష్ ఆదేశాల మేరకు.. సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి అరిఫుద్దిన్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామంలోని రైతు వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మూఢనమ్మకాలు, బాల కార్మిక నిర్మూలన, బాల్యవివాహాలు, వెట్టి చాకిరి నిర్మూలన తదితర అంశాలపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల కార్మిక నిర్మూలన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పిల్లలను బడిలో చదివించేందుకు కృషి చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కేశవులు, ప్రసాద్, రమాదేవి, స్వామి, భూపతి, రాహుల్, కృష్ణ, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

- ఎస్సై శ్రీనివాస్ రావు



నవతెలంగాణ - ధరూర్

ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలపై కనీస అవగాహన ఉండాలని ఎస్సై శ్రీనివాస్ రావు మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కొత్త చట్టాలు 2024 జూలై 1 నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860 ఇప్పుడు భారతీయ న్యాయ సంహితగా మార్పు చేయబడిందని, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ - 1973 ఇప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష, భారత సాక్షా చట్టం 1872 ఇప్పుడు భారతీయ సాక్ష్య అధి నియ, బాధితులకు ప్రభావంతమైన సహాయం, అందించడం, నేరాన్ని సుల భంగా నివేదించడం, నిర్దిష్ట కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి కావడం, నిర్దిష్ట కాల వ్యవ ధిలో విచారణ పూర్తి చేయడం, అందుబాటు, పారదర్శకత, త్వరగా న్యాయం చేయడం, ఎక్కడ నుంచైనా సమర్పించే అవకాశం, మీ ఫిర్యాదు/ కేసు పై పురోగతి పొందడం నిర్దిష్ట కాలవ్యవధిలో ఫిర్యాదు/ కేసు పూర్తి కావడం, విచారణ పురోగతి ఫిర్యాదుదారుడుకి 90 రోజుల్లోపు తెలియజేయ పరచడం, మహిళపై సాగే నేరాలతో పోరాటం, అనగా పెళ్లి పేరుతో మోసపూరితమైన వాగ్దానం ఉండదు. బాధిత మహిళకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం. బాధిత మహిళా గురించి వ్యక్తిగత సమాచారం వెల్లడించకుండా ఉండటం. ఆన్లైన్లో వాగ్మూలం నమోదు చేయడం, నేర సమాచారాన్ని ఎక్కడ నుంచైనా నివేదించడం, సాక్షికి భద్రత కల్పించే పథకం 2024 జులై 1 నుంచి వర్తిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా,33 రకాల వివిధ నేరాలకు పెరిగిన కఠిన శిక్షలు, కొన్ని కేసులలో శిక్షలుగా సామాజిక సేవలు,83 రకాల వివిధ నేరాలకు పెరిగిన జరిమానాలు విధించడం, 23 రకాల వివిధ నేరాలకు తప్పని సరి కనీస శిక్షణ వేయడం లాంటివి జరుగుతాయని ఎస్ఐ వివరించారు.

బాలల పరిరక్షణపై అవగాహన

మల్దకల్ : మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మద్దెల బండ గ్రామంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామా, మండల, జిల్లాలో కొంత మంది వ్యక్తులతో ఏర్పడే బృందం. బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అన్నారు. ఈ కమిటీ లు బాలల హక్కులను కాపాడడంలో, వారికీ ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో పని చేస్తాయన్నారు. బాలలంతా బడికి వెళ్లేలా చూడడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడడం, బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలు ఎలాంటి పనులకు వెళ్లకుండా చూడడంతో పాటు బాలల ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తాయని అన్నారు. డీసీపీయూ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని వారందరూ కూడా స్వేచ్ఛయుత వాతావరణంలో పెరగాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు , బాలల పై జరిగే శారీరక, మానసిక , లైంగిక వేధింపులు నుంచి రక్షణ, చైతన్యం కావాలని, ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు,హెడ్ మాస్టర్ రేణుక, ఎస్ఎంసీ ఛైర్మన్ శీలమ్మ, దేవమ్మ, ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలిన.. ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ - గట్టు



హైదరాబాదులో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభకు గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామం నుంచి ఎంఆర్పిఎస్ నాయకులు హైదరా బాద్‌కు తరలి వెళ్లారు. మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా పార్టీలకు , సంఘాలకు అతీతంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సిములు, ప్రభుదాస్, హనుమంతు, అనందు, వీరేష్ . , దూలయ్య తదితరులు ఉన్నారు.

బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వసతి గృహాల విద్యార్థులకు ఈ నెల 16 నుంచి బయోమెట్రిక్ హాజరు నమోదు నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాలను, గంజిపేట - బీసీ వసతిగృహం-బీ లను కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. వసతి గృహాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఈ నెల 16 నుం చి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న 3వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులకు చదివించి వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం ప్రతిరోజు మంచి పౌష్టికాహారాన్ని అందిం చాలన్నారు. ఈ సందర్భంగా వంట గదులను, భోజనశాలలను, మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరుగుదొడ్లను, పరిస రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులందరినీ ఒకే దగ్గర కాకుండా తరగతుల వారీగా విభజించి విడివిడిగా ఉండేలా చూడాలన్నారు. వసతి గృహాలకు అవసరమైన తలుపులు, కిటికీల మరమ్మతుల పను లను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశి ంచారు. అంతకు ముందు స్థానిక ప్రియదర్శిని మహిళ డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. గత ఎన్నికలలో భాగంగా ఎన్నికల అవసరాలకు కళాశాలలో అవసరమేరకు నిర్మూలించిన గోడలను వెంటనే పున: నిర్మించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇం దుకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఇట్టి పనులను వచ్చే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ కలందర్ భాష, కళాశాల కమిటీ సభ్యులు సాయి శ్యామ్ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడుతూ కళాశాల కోసం వసతి గృహంతో పాటు ఒక లైబ్రరీ, బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని కోరగా కలెక్టర్ స్పందిస్తూ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ ప్రగతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారులు బీ. సరోజ, పంచాయతీరాజ్ ఈ ఈ దామోదర్ రావు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

జీ.ఓ 60 ప్రకారం జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెద్ద ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీవో 60 ప్రకారం .. జీతాలు చెల్లించాలని, కాంట్రాక్టర్ వేధింపులను అరికట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు బీ. ఆంజనేయులు డిమాండ్ చేశారు. జీతాలు ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించాలని, ఈ విషయమై కలెక్టర్‌కి త్వరలో ఫిర్యాదు చేస్తామని డీఎంఈ, టీవీవీపీ సర్క్యులర్ ప్రకారం.. 65 మంది వర్కర్లకు గాను 50 మందితో పని సరిపెడుతున్న టువంటి కాంట్రాక్టర్ నిలువు దోపిడినీ అరికట్టాలని కోరుతూ మంగళవారం గద్వాల జిల్లా ఆసుపత్రి పరివెక్షణ అధికారి (సూపరింటెండెంట్) వినోద్‌కి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేసెంట్ కెర్ వర్కర్స్ కు ఏలైన్ అనే కాంట్రాక్టు ఏజెన్సీ సక్రమంగా జీతాలు, ఈ ఎస్ ఐ, పీఎఫ్ ఇవ్వకుండా కార్మికుల పొట్టకొడుతూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వర్కర్ల పై కాంట్రాక్టర్, సూపర్ వైజర్ చేస్తున్న అన్యాయం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు,. ఆస్పత్రిలో 220బెడ్లకు 100 మంది వర్కర్స్ పనిచేయాల్సి ఉన్నా.. 50 మందితోటే పని చేయిస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు అగ్రిమెంట్ ప్రకారం 140 బెడ్లకు అనుమతి ఉన్నాకూడా ఇంకా 15 మంది వర్కర్లను పెంచుకోకుండా అన్ని విధాలుగా ఉన్న వారితో వెట్టి చాకిరీ దోపిడి చేయిస్తూ వర్కర్ల పైన దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఖజానాను కాంట్రాక్టర్ ఖర్చు చేయకుండా జేబులు నింపుకుం టున్నారాన్నారు. వెంటనే కాంట్రాక్టర్‌ను తొలగించి డీఎంఈ సర్క్యులర్ ప్రకారం 220 బెడ్లకు 100మంది వర్కర్లను పెట్టుకునేందుకు సూపరింటెండెంట్ కలెక్టర్ ద్వారా చర్యలు తీసు కోవాలని కోరారు.వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్లను భవిషత్ లో తీసు కోకుండా కార్మికులకు సరైన జీతాలు భద్రత కల్పించే కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్ ఇవ్వాలన్నారు. జిల్లా ఆస్పత్రి కార్మికుల 3నెలల పెండింగ్ జీతాలు చెల్లిపు, వర్కర్ల తొల గింపు వంటి సమస్యల పై కాంట్రాక్టర్ కు వ్యతిరే కంగా ఆందోళన చేస్తామని తెలపగా సూపెరింటెం డెంట్ 4, 5 రోజుల సమయం ఇవ్వాలని, సమస్యలు పరిష్కారం చేద్దాం అన్నారు . ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి, కార్యదర్శి పరుశ, కార్మికులు ,పర్ష చామంతి, లక్ష్మణ్, మతిన్, భాష, వెంకటేశ్వరీ , కన్నా, లక్ష్మణ్, తదితరుల తోపాటు సెక్యూరిటీ, శానిటేషన్, పెషెంట్ కేర్ వర్కర్స్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ లను గుర్తించండి : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలో గృహ అవసరాలకు ఉపయోగించే విధంగా మరికొన్ని ఇసుక రీచులు ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన ఖనిజ నిల్వల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్ ల అనుమతుల పై సమీక్షించారు. 2016 సంవత్సరంలో ఊక చెట్టు వాగు రీచ్ నుండి టిఎస్ఎండిసి వారికి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. గత సంవత్సరం వాగులో నీరు చేరడంతో ఇసుక తరలింపు నిలిచిపోయింది. నిలిచిపోయిన ఊక చెట్టు వాగు రీచ్ నుండి తిరిగి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సదరు సంస్థ దరఖాస్తు చేసుకున్నదన్నారు. ఏ.డి. మైన్స్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన కలక్టర్ కమిటీ సభ్యులు రీచ్ ను సంయుక్తంగా పరిశీలించి ఇసుక తీసుకునేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను నివేదిక రూపంలో ఇవ్వాల్సిందిగా కమిటీ సభ్యులను ఆదేశించారు.అదేవిధంగా వనపర్తి జిల్లాలో గృహ నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక తీసుకోడానికి కొత్త రీచ్ లు ఉంటే తహశీల్దార్లతో మాట్లాడి వివరాలు సేకరించాలని మైన్స్ అధికారిని ఆదేశించారు.అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్ , ఏ.డి. మైన్స్ అధికారి గోవిందరాజులు, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి మోహన్, ఇరిగేషన్ శాఖ అధికారులు, డీపీఓ రమణమూర్తి, తహసిల్దార్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డీ. సరోజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుటకు ఆర్థిక సహాయం అందించుటకు TOFEL/ GRE/GMAT/ IELTS నందు ఉత్తీర్ణత సాధిం చిన వారు అర్హులని పేర్కొన్నారు. యూ.కే , యూ.ఎస్.ఏ, కెనడా, ఆస్ట్రేలియా,జర్మనీ,జపాన్,ఫ్రాన్స్,న్యూజిలాండ్,సింగపూర్‌దేశాలలో విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులు http://www. epass. cgg.gov.in వెబ్సైట్‌లో ఈ నెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని చిమనగుంటపల్లిలో మాజీ టీఆర్ఎస్వీ నాయకులు ఉదయ్‌కరణ్‌చారి వ్యక్తిగత కారణంగా మరణించారు. ఆ కుటుంబానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉదయ్ కిరణ్ గతంలో కొద్ది రోజులు బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగంలో చురుకుగా పనిచేసేవారన్నారు. వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరంగా ఉన్నారని ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారని చిన్న వయ సులో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు.మానవతా దృక్పథంతో కుటుంబ సభ్యులను ఆదుకోవాలని సదుద్దేశంతో 25వేల రూపాయలను వారి కుటుంబానికి అందించారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి ,యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్,మహేశ్వర్‌రెడ్డి,సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాలరాము,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాజశేఖర్ చారికి పరామర్శ



నవతెలంగాణ వనపర్తి రూరల్

కార్పెంటర్ సంఘం నాయకులు మాణయ్య చారి కుమారుడు రాజశేఖర్ చారి ఇటీవల ప్రమాదానికి గురై సుధా నర్సింగ్ హోమ్ నందు చికిత్స తీసుకుంటున్న అతన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈయన ఆరోగ్య పరిస్థితిని ఆస్పత్రి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మాణిక్యం ,గంధం పరంజ్యోతి, గులాంఖాదర్‌ఖాన్ ,నీల స్వామి, మహేశ్వర్ రెడ్డి, దేవర్ల నరసింహ, ఇన్వర్ధర్ పాషా, రాము, గౌడ నాయక్ ,సుధాకర్ రెడ్డి ,కరుణాకర్ పాల్గొన్నారు

క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి రక్తదానం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కొత్తకోట గ్రామానికి చెందిన నిరంజన్ క్యాన్సర్ వ్యాధితో భాదపడుతున్నారు. పాలమూరులో చికిత్స పొందుతున్నాడు. ఇతని పరిస్థితి బాగాలేక, రక్తం లేక ఇబ్బంది పడుతున్న ఇతనికి యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ ముని కుమార్ తో రక్తదానం చేయించారు.

శ్రీధర్ రెడ్డి హత్య పై పోలీసు అధికారుల నిర్లక్ష్యం : మాజీ మంత్రి

నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబావి మండల కేంద్రంలోని అభిలాష్ రావు ఇంట్లో మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి ,బొడ్డు. శ్రీధర్ రెడ్డి హత్యపై ఆయన మాట్లాడుతూ దాదాపుగా హత్య జరిగి మూడు నెలలు కావస్తున్న కేసు పై పురోగతి లేదని ఆయన అన్నారు. కొందరు అధికారులు ఏరుకోరి పోస్టు తెప్పించుకొని వ్యక్తులకు పనిచేస్తున్నట్టుగా అనిపిస్తుంది అని పోలీస్ వ్యవస్థనే నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం వాళ్ళ పనితనాన్ని చూపించి పోలీస్ యంత్రాంగం పై ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాలని పోలీస్ పై అధికారులు విజ్ఞప్తి చేస్తున్నాం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పోలీస్ అధికారులు కేవలం వ్యక్తులకే పని చేస్తున్నట్టుగా పోలీస్ వ్యవస్థ ఉందని అన్నారు. హత్యకు గురైన బొడ్డు శ్రీధర్ రెడ్డి తల్లిదండ్రులు పిటిషన్ ఇస్తే ఇప్పటివరకు ఆ సంఘటనపై పోలీసులు చేయాల్సిన పని దోషులను పట్టుకొని న్యాయస్థానానికి పట్టించలేదని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం లోని సంఘటన పై మంత్రి మతిభ్రమించి చనిపోయిన వ్యక్తిపై నీచమైన నిందారోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. నిష్పక్షపాతంగా ఇన్వెగేషన్ చేయాల్సిన పోలీసులను టీజీపీ ని ప్రశ్నిస్తున్నానన్నారు. స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ వేయండి అని చెప్పి మూడు నెలలు కావస్తున్న పోయిందని ఆయన అన్నారు ఇలాగే కాలయాపన చేస్తే ఈ ప్రాంత ప్రజలకు పోలీసు వ్యవస్థ పై నమ్మకం పోతుందని అన్నారు. ఈ ప్రాంతంలో శ్రీధర్ రెడ్డి హత్య జరిగిన రాత్రి ఏ గ్రామాల్లో కరెంటు పోలేదు అదే గ్రామంలో ఎందుకు పోయింది సాంకేతిక ప్రాబ్లమా? ఎవరైనా కావాలి అని తీశారా అనే కోణంలో పోలీసులు లైన్మెన్ కానీ విద్యుత్ అధికారులను కానీ విచారణ లేకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు.ఎస్పై సీఐపై మాకు నమ్మకం లేదు ఈ కేసు మీద సీఎం చెప్పినట్టుగానే సిట్ పనిచేయకపోతే డిజిపి ఆఫీస్ ముందు శ్రీధర్ రెడ్డి తల్లిదండ్రులతో ధర్నా చేపడతామని హెచ్చరించారు. షాద్నగర్ లో చిన్న దొంగతన కేసు లో అనుమానంతో దళిత మహిళను వివస్త్ర చేసి హింసించి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. లక్ష్మి పల్లి గ్రామంలో మూడు నెలల కాలం కావస్తున్న శ్రీధర్ రెడ్డి హత్య పై ఇప్పటివరకు కేసు పై ఏలాంటి పురోగతి లేదు పోలీస్ యంత్రాంగం ఎటువైపు పని చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి తండ్రి బొడ్డు శేఖర్ రెడ్డి గ్రామస్తులు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిలాష్ రావు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, డేగ శేఖర్ రామన్ గౌడు జింకల రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తితో పోరాడాలి : ఏఐవైఎఫ్

నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రతి ఏఐవైఎఫ్ కార్యకర్త దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ చేగువేరా స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలిచి పోరాడాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు అన్నారు మంగళవారం వనపర్తి లో జిల్లా కార్యాలయంలో నిర్మాణ సభలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏఐవైఎఫ్ కార్యకర్త అండగా ఉంటాడని ధైర్యాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. అప్పుడే ప్రజలు మన వెంట నడుస్తారని న్యాయానికి అండగా బాధితులకు తోడుగా నిలవాలని స్థానిక సమస్యలను గుర్తించి పని చేయాలని ఆయన అన్నారు. బిజెపి యువతలో మతం విషయం నింపి పెడదారి పట్టిస్తుందన్నారు. దేశంలో అన్నదమ్ముల వలె కలిసి జీవించే హిందూ ముస్లిం, క్రైస్తవుల మధ్యన మతం చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందుతుందన్నారు.

దీన్ని ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు. పార్లమెంటులో 400 సీట్లు సాధిస్తామని ప్రగల్బలు పలికిన 240 సీట్లకే పరిమితం చేశారని ఆయన గుర్తుకు చేశారు యువతలో చైతన్యం నింపాల్సిన బాధ్యత ప్రతి మన కార్యకర్తపై ఉందని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. తనకు పిల్లలు లేరని చెబుతున్న ప్రధానికి ఆదాని, అంబానీతో సహా 36 మంది దత్తపుత్రులు ఉన్నారని దేశ సంపద వారికి దోచిపెడుతున్నారని తెలిపారు. 32 మంది 15 వేల కోట్ల ప్రపంచ బ్యాంకుతో అప్పు తీసుకొని విదేశాలకు పారిపోతే వడ్డీతో సహా 25 కోట్లను మోడీ ప్రపంచ బ్యాంకుకు చెల్లించడమే ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితేనే నాయకులుగా ఎదుగుతారని దీన్ని మన కార్యకర్తలు గుర్తించాలని ఆయన అన్నారు. సాంఘిక దురాచారాలు మూఢనమ్మకాల నుంచి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన అన్నారు. జిల్లా ఇన్చార్జి రమేష్ మాట్లాడుతూ వరకట్న హత్యలు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని యువత బాధితులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో యువశక్తి అధికంగా ఉందని శ్రీశ్రీ చెప్పినట్లు కొంతమంది యువకులు పుట్టుకతోనే వృద్ధులుగా జీవిస్తున్నారని, యువకులను చైతన్యం చేసి సమాజ శ్రేయస్సు కోసం పని చేసే దిశగా నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యత్త మహేష్ ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ ,వంశీ పాల్గొన్నారు

కురుమూర్తికి విప్లవ జోహార్లు

అంత్యక్రియలో సీపీఐ నాయకులు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన సీపీఐ పార్టీకి కురుమూర్తి సోమవారం హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మంగళవారం సీపీఐ పార్టీ నాయకుడు కురుమూర్తి మృతదేహంపై పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యేసయ్య, విధేయుడు, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి కళాకారులు వాసు, తుపాకుల వెంకటేష్, గోపాల్, అంజనేయులు గ్రామ సీపీఐ పార్టీ నాయకులు కురుమయ్య ప్రకాష్, పాష తదితరులు పాల్గొన్నారు.

తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం వారి కుటుంబంతో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని ఆయన భార్య కుమారు నితో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతల, అణగారిన వర్గాల, బీద ప్రజల, మహిళల, విద్యా ర్థుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే ముం దుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా చేస్తున్నామని ఆయన తెలిపారు.

విద్యార్థులకు బూట్లు అందజేత



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మమ్మాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 46 మంది విద్యార్థులకు మంగళవారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉచితంగా బూట్లు, సాక్సులు అందజేశారు. పేద విద్యార్థులకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తే క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉన్నత విద్యాభ్యాసంతో భవిష్యతులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారనే ఆశాభావంతో సాయం చేసినట్లు మాజీ జెడ్పీటీసీ హరిచరణ్ రెడ్డి అన్నారు. మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన దాతృత్వ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు బాలసాగర్, ప్రియదర్శిని, అనంత రెడ్డి ఉన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామం లో నిత్వసర సరుకులు పంపిణీ కార్యక్రమం లో ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరక్టర్ శ్రీనివాస్ యాదవ్అధ్వర్యంలో ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ తరఫున నిత్యవసర సరుకులతో పాటు జీవన భృతి అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ శివ. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మంద కృష్ణ మాదిగ కు స్వాగతం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చేపట్టిన ఎబిసిడి వర్గీకరణ ఉద్యమ ఫలితంగా సుప్రీంకోర్టు లో ఎస్సీ మాదిగ ఉపకులాల పక్షాన తుది తీర్పు రావడంతో ఢిల్లీ నుండి విజయాన్ని అందుకొని సికింద్రాబాద్‌లో మొదటి సారిగా కాలు మోపుతున్న సందర్భంగా స్వాగతం పలికేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు జోగు ప్రదీప్ ఆధ్వర్యం లో తిమ్మాజిపేట మండలం నుండి 15 వాహనాల్లో 100 మందికి పైగా సికింద్రాబాద్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకు ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దానం జగన్ రాజ్ మీది సురేందర్ దానం బాలరాజ్ దేవస్వామి గోపికృష్ణ కొత్త వెంకటేష్ ప్రశాంత్ కాళ్ళ రాజు బాలస్వామి మీ దగ్గర గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కొండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం బాబు, జగదీశ్వరరావు, నాగశేషు యాదవ్, గుట్ట ఉస్మాన్, పోడేండ్ల సురేష్ యాదవ్, ఆదిరాజు, ఆదిశరత్, పుట్ట రాముడు, దూరెడ్డి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సంక్షేమం జరుగుతుందని 13వ వార్డు కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పూర్తి సహాయ, సహకారాలతో కృష్ణవేణికి రూ.60వేలకు విడుదలైన సీఎంఆర్ఎఫ్ చెక్కును వారు స్వయంగా లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇక్బాల్, కృష్ణమ నాయుడు, సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : సీపీఐ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

సందర్భంగా బాల్ నరసింహ మాట్లాడుతూ కొల్లాపూర్ మండలం లోని ముక్కిడి గుండం గ్రామంలో ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాళిన సంఘటనలో పోలీసులు విచారణ జరిపించి నిజ,నిజాలు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ముక్కిడిగుండం గ్రామంలో గత పది రోజుల క్రితం ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాలిపోయిన సంఘటన పై న్యాయ విచారణ జరిపించాలి. ముక్కిడి గుండం.గ్రామానికి చెందిన తిరుగుడు మశమ్మ అనే ఆదివాసి చెంచు మహిళను అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమగొల్ల వారు వెట్టిచాకిరి కింద జీతం కుదుర్చుకున్నారు.అదే విధంగా మశమ్మ పిల్లలను కూడా ఓరే శివయ్య, సాయికృష్ణ, ముద్రగొల్ల బాబులు వెట్టిచాకిరి కింద పని చేయించుకుంటున్నారు. తిరుగుడు మైసమ్మ కు చెందిన తొమ్మిది మంది మైనర్ బాలురను, ముక్కిడిగుండం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందినవారు వెట్టి చాకిరి చేయించు కుంటున్నారు. మశమ్మకు చెందిన మూడు ఎకరాల ఐదు గుంటల వ్యవసాయ భూమిని లాక్కొని నీ అయిదుగురు సంతానాన్ని శాశ్వతంగా వెట్టిచాకిరి చేయించుకోవాలన్న



ఉద్దేశం స్పష్టంగా కనబడుతుంది. ఈ క్రమంలో గత మూడు నెలల క్రితం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు ఈశ్వరమ్మ ఘటన మారేడుదిన గ్రామం లో జరిగిన సంఘటన మరువక ముందే, మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరన్న ధీమాతో,అన్యం పుణ్యం ఎరగని అమాయక ఆదివాసి చెంచు విద్యార్థులను, బడులలో ఉండాల్సిన పిల్లలను తమ దగ్గర వెట్టిచాకిరి చేయించుకుంటూ నరకం చూపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నించే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా తిరుగుడు మశమ్మ కాలిన సంఘటనలో మొత్తం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి చెంచు విద్యార్థులను తమ ఆధీనంలో ఉంచుకొని గొర్రెలను కాపిస్తూ, వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కింద, వెట్టిచాకిరి చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించినట్లయితే మళ్లీ ఇట్లాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయి.వెంటనే బాధిత మహిళ తిరుగుడు మశమ్మకు మెరుగైన వైద్యం అందించాలి.

"పట్టించుకోని ఐటీడీఏ అధికారులు"

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అమాయక చెంచు విద్యార్థులను వెట్టిచాకిరి చేయించుకుంటూ,తమ బాల్యాన్ని నాశనం చేస్తున్నటువంటి అగ్రకుల మను వాదుల మీద చర్యలు తీసుకోకుండా వాళ్లకు వత్తాసు పలుకుతున్నటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి. చెంచుల పాదయాత్ర సందర్భంగా వారితో చర్చించి మీ డిమాండ్లు మొత్తం రెండు నెలలలో పరిష్కరిస్తానని ఐటిడిఎ పిఓ మాట ఇవ్వడం జరిగింది. దాదాపు 20 డిమాండ్లలో ప్రధానమైన డిమాండు మా భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, మండల నాయకులు జంగం శివుడు యూసుఫ్ పాల్గొన్నారు.

బాధితురాలుకు మెరుగైన వైద్యం అందించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య



నవ తెలంగాణ-కందనూలు

బాధితురాలుకు మెరుగైన వైద్యం అందిచాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా మండల పరిధిలోని గగ్గలపల్లిలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న మిషన్ భగీరథ ఉద్యోగి(హెల్పర్) అయిన కావలి నాగయ్య అనారోగ్యంతో ఉన్నారు. హెల్పర్ నాగయ్య కూతురు కావలి భీమమ్మ పనిలోకి రావడంతో ఆమెను ఉద్దేశపూర్వకంగా ఒక మహిళా అని చూడకుండా ఆమెకు సెక్రటరీ ఆదేశాల మేరకు భీమమ్మను వాటర్ ట్యాంక్ లోకి దింపించి కడిగిస్తుండగా మెట్లు జారీ 20 పీట్లపై నుండి ట్యాంకులో పడి కర్భాశయానికి తీవ్రంగా దెబ్బతగిలింది. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా ఓ ఒక్క మిషన్ భగీరథ అధికారి కూడా వచ్చి పరామర్శించకపోవడమే కాకుండా డ్యూటీకి రావాలని వత్తిడి పెడుతుండగా ఇట్టి విషయం తెల్సుకొని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య పరామర్శించి మిషన్ భగీరథ అధికారులను మందలించారు.వాటర్ పర్యవేక్షణ చేయాల్సిన ఉద్యోగితో ట్యాంక్ ఎలా కడిగిస్తారని అడుగగా మాకు తెలిదంటూ నాగర్ కర్నూల్ డివిజన్ అధికారి శైలజ గారు వచ్చి వివరాలు తెల్సుకోవడం జరిగింది.అదేవిధంగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ బాధితురాలుకు మెరుగైన వైద్యం అందిచాలని కోరారు. సిపిఐ జిల్లా నాయకులు మర్యాద వెంకటయ్య,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడు శివ శంకర్, కపిలవాయి గోపిచారి లు పరామర్శించారు.

ప్రజాస్వామ్యానికి పాతర వేసే నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కందనూలు

మోదీ సర్కారు తీసుకొచ్చిన మూడు కొత్త చట్టాలను 'భారతదేశ చరిత్రలో అత్యంత క్రూరమైన నేర చట్టాలు' అని,ప్రజాస్వామ్యానికి పాతర వేసే నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జాతీయ సమితి పిలుపులో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 3 క్రిమినల్ చట్టాల గురించి నాగర్ కర్నూల్ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు దేశామోని ఆంజనేయులు ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అధికార దురహంకారంతోనే కేంద్రం ఇలాంటి చట్టాలు తీసుకొచ్చిందని వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పార్లమెంటులో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి... బల వంతంగా ఈ చట్టాలను ఆమోదించిందని, ఈ చట్టాల్లో అనేక తిరోగమన నిబంధనలు ఉన్నాయని వారు విమర్శించారు. 17వ లోక్ సభ గడువు కొద్దిరోజుల్లో ముగుస్తుందనగా ప్రజా స్వామ్య విరుద్ధంగా ఎవరో తరుముతున్నట్టు వేగంగా ఆమోదించి జులై 1వ తేదీని అమలులోకి తెచ్చారన్నారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియామ్ (బీఎస్ఏ)లను



ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్పిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు బదులు హిందీలో పలికే కొత్తచట్టాలు తెచ్చారన్నారు. ఎలాంటి సంసిద్ధత, చర్చలు జరపకుండా, నిపుణుల న్యాయప్రవీణుల సూచనలుసైతం ఆలకించ కుండా నేర న్యాయవ్యవస్థ మొత్తంలో పూర్తి మార్పులు చేశారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వ విధానాలపై 18వ లోక్‌సభ ఎన్నికలపై తీవ్ర కలవరపరిచి భవిష్యత్లో మరింత దెబ్బకొట్టే విధంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఏమీ జరగలేదన్నట్లుగా బ్రిటీష్ పాలన నాటికంటే మరింత క్రూరమైన చట్టాలను మోదీ ప్రభుత్వం ఆమోదించి అమలులోకి తీసుకువచ్చి ఉంద న్నారు.. కార్యక్రమంలో పాల్గొన్న నాయ కులు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడల బాల పీర్, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మధు, జిల్లా నాయకులు ప్రకాష్, నవీను, ప్రవీను, తరుణ్, తదితరులు పాల్గొన్నారు

16న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రతిరోజు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఈనెల 16న పాలెం వెంకన్నకు భక్తులు 5లక్షల వెండి అభరణాలు బహుకరణ చేయనున్నట్టు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు. మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీఅలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 16న శ్రావణ రెండవ శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలుప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు.ఈనెల 16న శుక్రవారం రోజు స్వామి వారికి ఉదయం 7 గంటలకు పంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకం, అనంతరం 10గంటల నుండి సామూహిక వరలక్ష్మీ వ్రతాలు,సాయంత్రం 6 గంటలకు మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన,భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పాలెం గ్రామానికి చెందిన వరకాల జయప్రద జ్ఞాపకార్థం వారి భర్త వరకాల శ్రీరాములు కుటుంబ సభ్యులు వరకాల రాఘవేందర్,హరిక,హరిప్రియ,వినయ్ కుమార్,శ్రీలక్ష్మీసాయిప్రసాద్ స్వామి వారికి వెండి కిరీటం, కర్ణభరణం. సూర్యకటారి,అమ్మవారికి కిరీటం, కర్ణభరణంసుమారు 5లక్షల విలువగల వెండి ఆభరణాలు స్వామివారికి బహుకరణ చేశారని అన్నారు.తెలిపారు.

మోడల్ పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు..



నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు తమను తాము పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పుష్పలత , వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.